

నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 7 | ఫిబ్రవరి | 2026 | పేజీలు : 19

విందుల జోరు

# మున్సిపల్ పోరు...

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 06, మేజర్ న్యూస్: ఉమ్మడి జిల్లా లో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మందు,విందులతో వార్డులు కళకళలాడుతున్నాయి. మున్సిపల్ ఎన్నికలకు సమయం దగ్గర పడుతండటంతో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు ఖర్చుకు వెనకాడటం లేదు. ప్రత్యర్థి పార్టీల పై చేయి సాధించాలన్న లక్ష్యంతో ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నారు. మహిళలు, యువ మిగతా 2లో..

- మందు, విందులతో ఓటర్ల కు గాలం
- పోటా పోటీగా అభ్యర్థులు ఖర్చు
- కళకళలాడుతున్న వార్డులు

## మే మొదటి వారం లోగా సరస్వతి అంత్య పుష్కరాల పనులు పూర్తి చేయాలి



2 లో

- 60 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం
- రూ.30 కోట్లతో అభివృద్ధి పనులు
- ప్రతి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పనుల పర్యవేక్షణ
- రోడ్లు, పార్కింగ్, టెంట్ సిటీ ఏర్పాట్లకు అధికారులకు ఆదేశాలు
- సరస్వతి, గోదావరి ఘాట్ల వద్ద మౌలిక వసతుల విస్తరణ
- పనుల పర్యవేక్షణకు నోడల్ అధికారుల నియామకం
- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్
- శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు
- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్



2 లో

## ప్రజల సౌకర్యం కోసమే అభివృద్ధి పనులు

మంత్రి కొండా సురేఖ

ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు

## ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరిక

బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీలో చేరిక

మంత్రి సీతక్క



6 లో

- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్
- సభాస్థలి ఏర్పాట్ల పరిశీలన



8 లో

## సీఎం పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత

# మున్సిపల్ పోరు...

మొదటి పేజీ తరువాయి..

ఓటర్లే టార్గెట్ గా వ్యహాలు రచిస్తున్నారు. సాయంత్రం వేళల్లో మందు పార్టీలు ఇస్తూ ఆకట్టుకుం టున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. కొన్ని వార్డులో అభ్యర్థులు చికెన్, మటన్ తో దావత్ లు ఇస్తున్నట్లు సమాచారం. కాగా ఇంటింటి ప్రచారానికి సైతం భారీగా ఖర్చు చేస్తున్నారు.

### పోటా పోటీగా ఖర్చు...

మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులు ప్రచారం కన్నా ప్రలోభాల పైనే ఆసక్తి చూపుతున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.ప్రచారానికి ఖర్చు చేయడం కన్నా ఓటరును ప్రసన్నం చేసుకునేందుకు ఎంత వరకైనా ఖర్చు చేయడానికి వెనుకాడడం లేదు. గతంలో ఎన్నికలకు ఒక రోజు ముందు ఓటర్ల ఇళ్ల కు పంపించే వారు. ఇప్పుడు పరిస్థితి పూర్తి గా మారిపో యిందని పలువురు పేర్కొంటున్నారు. షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచే కాలనీలో , వార్డులో పార్టీలు మొదలయ్యాయి. ఎలగైనా గెలవాలనే కసితో ఉన్న అభ్యర్థులు ఓటర్ల ను ప్రసన్నం చేసుకునేందుకు పోటా పోటీగా లిక్కర్ కొనుగోలు చేసి పంపిణి చేయడం పై దృష్టి సారించారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. దీనికి తోడు ప్రచారంలో పాల్గొన్న వారందరికి చుక్క, ముక్క తో విందులు ఏర్పాటు చేస్తున్నారు. కొందరు అభ్యర్థులు నేరుగా వైన్స్ నుంచి పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి లిక్కర్ ను తమ అనుచరుల వద్ద స్టాక్ పెట్టించి రాత్రి పూట పంపిణి చేస్తున్నారనే వార్తలు వెలువడుతున్నాయి.

## ప్రజల సౌకర్యం కోసమే అభివృద్ధి పనులు

## మంత్రి కొండా సురేఖ



వరంగల్ టౌన్, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ సూర్య: ప్రజల సౌకర్యం కోసమే అభివృద్ధి పనులను పునర్ నిర్మిస్తున్నామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 35 వడివిజన్ లో 50 లక్షల వ్యయంతో మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం, 50 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.28వ డివిజన్లో 100.00 లక్షల వ్యయంతో డ్రైన్ పనులకు నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ పట్టణాల అభివృద్ధికి గట్టి సంకల్పంతో ప్రజల కోసం పనిచేసే ప్రజా ప్రభుత్వం అని తెలిపారు.పట్టణాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, మౌలిక వసతులు, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యంపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో ముందుకెళ్తోందని మంత్రి సురేఖ తెలిపారు. మాటల్లో కాదు, పనిలో మార్పు చూపించే ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అని తెలిపారు. 18వ డివిజన్ లో సయ్యద్ అబ్దుల్ రెహమాన్ ఆర్ఎక్స్ హెల్త్ క్లినిక్ ను మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా అబ్దుల్ రెహమాన్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. 34 వ డివిజన్లో విన్ లైఫ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను మంత్రి సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యపరంగా మంచి సేవలు అందించాలని కోరారు.



# మే మొదటి వారం లోగా సరస్వతి అంత్య పుష్కరాల పనులు పూర్తి చేయాలి

కాళేశ్వరం ఫిబ్రవరి 06 మేజర్ న్యూస్ సూర్య:మే మొదటి వారం నాటికి సరస్వతి అంత్య పుష్కరాలకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె కాళేశ్వరంలో పర్యటించి దేవాలయం, సరస్వతి ఘాట్, కాళేశ్వరం వంతెన, ముక్తి వనం తదితర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం దేవాలయ ఈఓ కార్యాలయంలో పిఆర్, విద్యుత్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, దేవాదాయ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సరస్వతి అంత్య పుష్కరాల నిర్వహణ కోసం ప్రభుత్వం రూ.30 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. పనులు సకాలంలో పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఇంకా మూడు నెలల సమయం మాత్రమే ఉన్నందున ప్రాధాన్యతను గమనించి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.సరస్వతి ఆది పుష్కరాలకు 40 లక్షల మంది భక్తులు హాజరయ్యారని, అంత్య పుష్కరాలకు సుమారు 60 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పనుల పురోగతిని ప్రతి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షిస్తామని వెల్లడించారు.కుదురుపల్లి-బీరసాగర్ రహదారి నిర్మాణానికి అంచనాలు ఇవ్వాలని, సిరొంచం నుంచి గోదావరి ఘాట్ వరకు తాత్కాలిక రహదారి, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. టెంట్ సిటీ, పార్కింగ్ ప్రాంతాలు, సరస్వతి ఘాట్, గోదావరి





ఘాట్ వద్ద జనరేటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. మ్యూజియం ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించాలని ఈఓను ఆదేశించిన ఆమె, స్వామి దర్శనానికి భక్తులకు ఇబ్బందులు లేకుండా క్యూ లైన్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. పనుల పర్యవేక్షణకు నోడల్ అధికారులను నియమించాలని



సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అంచనా ప్రతిపాదనల్లో మార్పులు ఉంటే రెండు రోజుల్లో సవరించిన ప్రతిపాదనలు అందజేయాలని తెలిపారు. టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి పనులు వెంటనే ప్రారంభించాలని సూచించారు. సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ను నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీ సంకీర్త్, ధార్మిక సలహాదారుడు గోవింద హరి, జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, దేవాదాయ శాఖ ఈఈ దుర్గా ప్రసాద్, పిఆర్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, విద్యుత్, సమాచార శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### స్వామివారికి ప్రత్యేక పూజలు

ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు దేవాదాయ శాఖ సంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.



## ఈ నెల 11న పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో సెలవు



హనుమకొండ, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ సూర్య: పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుటకు గాను ఈనెల 11వ తేదీన జరగనున్న పోలింగ్ రోజున స్థానిక సెలవు గా ప్రకటిస్తూ హనుమ కొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచన ప్రకారం కలెక్టర్ కు కల్పించ బడిన అధికారాల మేరకు జిల్లాలోని పరకాల మ్యూనిసిపాలిటిలో పోలింగ్ జరిగే ఈ నెల 11వ తేదీన ప్రభుత్వ, సంస్థల ఉద్యోగులకు, సాధారణ సెలవు, ఎన్నికల ప్రాంతంలో ఉన్న షాపులు సంస్థలు ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు ఉపయోగించే ప్రభుత్వ భవనాలు విద్యాసంస్థల భవనాలకు ఈనెల 10వ తేదీన మంగళవారం పోలింగ్ కు ముందు రోజు, 11వ తేదీన బుధ వారం పోలింగ్ రోజు, 13వ తేదీ శుక్రవారం ఓట్ల లెక్కింపు తేదీల్లోసెలవును ప్రకటించినట్లు పేర్కొన్నారు. అందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఓటర్లు తప్పకుండా తమ విలువైన ఓటును పోలింగ్ రోజున వినియెగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన...



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 06మేజర్ న్యూస్): మున్సిపల్ ఎన్నికల లో భాగంగా ఎన్నికల రిసెప్షన్ కేంద్రాలను, స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ కౌంటింగ్ ప్రదేశాలను జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాం ప్రసాద్ లాల్ పరిశీలించారు.శుక్రవారం డోర్నకల్ మండల కేంద్రంలోని నిర్మల హైస్కూల్ లో ఏర్పాటుచేసిన మున్సిపల్ ఎన్నికల రిసెప్షన్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ ప్రదేశాలను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఎలా కేంద్రాలను నిర్వహించాలి అనే అంశాలను పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు.అభ్యర్థులు, ఉద్యోగులు కూర్చునే విధంగా ఏర్పాట్లు చేయాలని, పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని,ఎన్నికల సంఘం సూచించిన ప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వారి వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, స్థానిక మున్సిపల్ కమిషనర్ ఉదయ్, తాహసిల్దార్ రాఘవరెడ్డి, సంబంధిత అధికారులు ఉన్నారు.

# ఎన్ఎస్ఎస్ యూత్ ఫెస్టివల్లో

# బండారుపల్లి విద్యార్థినుల విజయం



ములుగు రూరల్, ఫిబ్రవరి 06, మేజర్ న్యూస్ సూర్య : కాకతీయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ యూత్ ఫెస్టివల్లో ములుగు మండలంలోని పీఎం శ్రీ బండారుపల్లి మోడల్ స్కూల్కు చెందిన విద్యార్థినులు యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థినులను రాష్ట్ర మంత్రి సీతక్క పిలిపించుకొని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే యూనివర్సిటీ స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ కూడా ప్రత్యేకంగా ప్రశంసించారు. పోస్టర్ పెయింటింగ్ పోటీలో పోరిక యువరాణి ప్రథమ బహుమతి, రంగోలి పోటీలో అజ్మీరా హేమలత ప్రథమ బహుమతి, సోలో సాంగ్స్ పోటీలో భూక్యా హేమలత ద్వితీయ బహుమతి సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ సింగారం దేవకి తెలిపారు. ఈ విజయాలకు మార్గదర్శకుడిగా బండారుపల్లి మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు, ములుగు జిల్లా ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం కన్వీనర్ చి. ప్రసన్ కుమార్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది విజేతలైన విద్యార్థినులను ఘనంగా అభినందించారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



గీసుగొండ పిబ్రవరి 06 మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రానికి చెందిన కందికొండ మొగిలి,వీరగోని సారంగపాణి ఇటీవల అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి పంపిన రూ.10వేల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబాలకు జిల్లా నాయకులు వీరగొని రాజ్ కుమార్ అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దౌడు బాబు ,కోల కుమార స్వామీ,ఉపసర్పంచ్ కోట ప్రమోద్, మేకల యాకుబ్,పొగాకు భిక్షపతి,దొనికేల రాములు,దౌడు సునీల్, రామా కుమారా స్వామి,దౌడు నర్సయ్య,ఇనుముల ప్రభాకర్, దౌడు రాజు,దౌడు రాజేష్ , పాకనాటి మధు,బండారి సతీష్,కోట ఐలయ్య,దౌడు రాంబాబు,కోట రాజీబ్ కోట నర్సయ్యా,చాపర్తి కొము రమ్మ మేకలబాబు,మేకల సుమన్,సారంపెల్లి రాజిరెడ్డి,చాపర్తి రాజు టైగర్,చాపర్తి రాజమౌళి,చాపర్తి రమేష్,చాపర్తి వరుణ్ కందికొండ సాంబయ్య,దిడ్డి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీలను సద్వినియోగం చేసుకోవాలి

### మండల విద్యాధికారి వజ్జ తిరుపతి



ములుగు, ఫిబ్రవరి6, మేజర్ న్యూస్ సూర్య : యువతలో క్రీడా ప్రతిభను వెలికితీయడం, శారీరక దృఢత్వం, క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి వజ్జ తిరుపతి విద్యార్థులు, యువతకు పిలుపునిచ్చారు. ములుగు మండలం బండారుపల్లి రెసిడెన్షియల్లో సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు తెలి పారు. ఈ పోటీలను ములుగు ఎంపీడీఓ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని నాలుగు క్లస్టర్లకు చెందిన యువతి, యువకులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. అథ్లెటిక్స్తో పాటు వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచే క్రీడాకా రులకు ఇది మంచి అవకాశమని, ఉత్తమ ప్రతిభ చూపిన వారికి తదుపరి స్థాయిలో పోటీ చేసే అవకాశం కూడా లభిస్తుందని వివరించారు. యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక సంఖ్యలో పాల్గొని సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మల్లన్న గుడి నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

### మద్దులపల్లి సర్పంచ్ సరిత



మహదేవపూర్ ఫిబ్రవరి 6,మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గోదావరి తీరాన వెలసిన మల్లన్న దేవుని ఆలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ ఎల్పుల సరిత రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. శుక్రవారం పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం క్షేత్రంలో జరగనున్న సరస్వతి అంత్య పుష్కరాల అభివృద్ధి పనులను పర్యవేక్షించడానికి వచ్చిన ఆమెకు వారు మల్లన్న ఆలయ నిర్మాణం కోసం నిధుల మంజూరి చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె సానుకూలంగా స్పందించి దేవాదాయ శాఖ డీఈ రమేష్ కు ఆలయానికి సంబంధించిన వివరాలు చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లచ్చిరెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# వ్యవసాయ విద్యా సందర్శన - విజన్ స్కూల్ వినూత్న కార్యక్రమం

### విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన

### కరస్పాండెంట్ వెంకట రామారావు బాహుబలేంద్రుని

వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 6 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని విజన్ స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు వినూత్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ వెంకట రామారావు బాహుబలేంద్రుని నేతృత్వంలో విద్యార్థులను సమీపంలోని మొక్కజొన్న పంట సాగు వ్యవసాయ పొలాలకు తీసుకెళ్లారు. విద్యార్థులకు మొక్కజొన్న పంట నిర్మాణం, పంట సాగు విధానం, రైతులు వ్యవసాయ కూలీలు పడే కష్టం





గురించి ప్రత్యక్షంగా వివరించారు. ఆహార ధాన్యాల విలువ, రైతుల ప్రాముఖ్యత, వ్యవసాయ రంగం మన జీవితానికి ఎంత ముఖ్యమో విద్యార్థులకు స్పష్టంగా అవగాహన కల్పించడం జరిగింది .అనేక మంది విద్యార్థుల తల్లిదండ్రులు వ్యవసాయ రంగానికి చెందినవారేనని గుర్తుచేస్తూ, వారి కష్టానికి గౌరవం ఇవ్వడం, ఆహారాన్ని వృథా చేయకూడదనే భావనను విద్యార్థులలో నాటే ప్రయత్నం చేశారు.విజన్ స్కూల్ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం పాఠ్యాంశాలతో పాటు ప్రాయోగిక విద్యకు ప్రాధాన్యం ఇస్తోందని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దమ రాణి, నాగమణి, శ్రీనివాస్ నరేష్ పాల్గొని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.





# ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సాహం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ సూర్య: చదువు తో పాటు క్రీడ ల్లో కూడా రాణించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.సీఎం కప్ లో భాగంగా శుక్రవారం స్థానిక ధర్మ కంచ మినీ స్టేడియం లో ఏర్పాటు చేసిన జనగామ నియోజకవర్గ స్థాయి పోటీలకు₹కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్₹ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలను తమ దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు.రాష్ట్ర స్థాయి లో జరిగే పోటిల్లో జిల్లా నుండి వెళ్లే క్రీడాకారులు తమ ప్రతిభ ను చూపించి చాలా మెడల్స్ జిల్లా కి వచ్చేలా ఆడి జిల్లా ఖ్యాతిని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీ య స్థాయిలో ఇనుమడింపజేయాలన్నారు. విద్యార్థుల ఫిటినెస్ ప్రకారం పాఠశాల లలో ఉన్న పి ఈ టి లు క్రీడలలో వారు రాణించేలా తగు శిక్షణ ఇవ్వాలన్నారు.సమయాన్ని వృధా చేయకుండా సెలవు లు వచ్చినప్పుడు విద్యార్థులు వారికి ఇష్టం ఉన్న క్రీడలకు సంబందించిన కొత్త కొత్త విషయాలు నేర్చుకోవాలన్నారు.పోటిల్లో ఓడిపోతే... నిరాశ చెందకుండా మరింత కసి తో ముందుకు పోవాలన్నారు. అనంతరం పోటిల్లో పాల్గొంటున్న క్రీడా కారులను కలెక్టర్ పరిచయం చేసుకొని క్రీడలను ఆడి వారిలో ఉత్తేజాన్ని కలిగించారు. కార్యక్రమం లో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ( ఇంచార్జి ) కోదండ రాములు, తహసీల్దార్, నియోజకవర్గ ఎంపీడీఓ లు తదితరులు పాల్గొన్నారు.





# ఎన్నికల నిర్వహణలో... ప్రతి అధికారి బాధ్యతతో నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





నర్సంపేట, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ సూర్య: ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి బాధ్యతతో, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారంనర్సంపేట జెడ్పి సెకండరీ స్కూల్ లో మునిసిపల్ ఎన్నికల సందర్భంగా పీఓలు, ఏపీఓలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరైనా రు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి బాధ్యతతో, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ నిర్వహణలో పారదర్శకత, సమర్థత ఎంతో కీలకమని, చిన్న పొరపాటు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. శిక్షణ అనంతరం నర్సంపేట మునిసిపల్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణకు వినియోగించే ఎన్నికల సామగ్రిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బ్యాలెట్ బాక్సులు, సీల్స్, బ్యాలెట్ పేపర్లు, రిజిస్టర్లు తదితర సామగ్రి సరైన సంఖ్యలో, సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి అధికారి పూర్తిస్థాయి అవగాహనతో పనిచేయాలని, ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న పీఎం శ్రీ జెడ్పి సెకండరీ స్కూల్ పరిసరాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రాధానోపాధ్యులు తక్షణమే శుభ్రత చర్యలు చేపట్టి పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమా, మునిసిపల్ కమిషనర్ భాస్కర్, తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి, ఎన్నికల అధికారులు, మునిసిపల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, పీఓలు, ఏపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల విధులను పిఓ, ఏపిఓలు సమర్ధవంతంగా నిర్వహించాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వర్ధన్నపేట, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ సూర్య: మున్సిపల్ ఎన్నికల విధులను పీఓ, ఏపీఓలు సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట రైతు వేదికలోమున్సిపల్ ఎన్నికల పీఓ,ఏపీఓలకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు.మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పారదర్శకంగా, స్వేచ్ఛాయుతంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేందుకు ప్రిసైడింగ్ అధికారుల పాత్ర చాలా కీలకమైనదన్నారు. ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఇచ్చే మెటీరియల్, బ్యాలెట్ బాక్స్ ల సీలింగ్ ప్రిసైడింగ్ అధికారుల డైరీ, బ్యాలెట్ పేపర్ అకౌంట్ ఏజెంట్ల సమక్షంలోనే బ్యాలెట్ బాక్సులను తెరవడం, తర్వాత ఉదయం 7 గంటలకు పోలింగ్ స్టార్ట్ చేయడం తదితర అంశాలపై కలెక్టర్ పీఓ, ఏపీఓలకు వివరించారు.పోలింగ్ సామాగ్రి స్వీకరణ నుండి పోలింగ్ ముగిసే వరకు ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటర్లకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడంతో పాటు అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనలను పాటిస్తూ





ఎన్నికల ప్రక్రియ మొత్తం నిష్పక్షపాతంగా జరగాలని తెలిపారు.ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతం టీ పోల్ లో అప్లోడ్ చేయాలని, పోలింగ్ కేంద్రంలోకి వాటర్ బాటిళ్లు, బ్యాగ్, మొబైల్, ఇంక్ ప్యాడ్ వంటివి అనుమతించవద్దని అన్నారు. 100 మీటర్ల అవతల వెహికల్స్ పార్కింగ్ చేసుకోవాలని, పోలింగ్ కేంద్రం వద్ద మెడికల్ టీమ్స్, వీల్ చైర్, అంగన్వాడీల సహాయకులు ఉంటారని తెలిపారు.అనంతరం మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ నిర్వహణ కలెక్టర్ పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎన్నికల నిర్వహణకు వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సీల్స్, బ్యాలెట్ పేపర్లు తదితర ఎన్నికల సామగ్రిని కూడా కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల సామగ్రి భద్రత, సరైన నిల్వ, రవాణా ప్రక్రియలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమ, తహసీల్దార్ విజయ్, మునిసిపల్ కమిషనర్ సుదీర్ కుమార్, మాస్టర్ ట్రైనర్లు శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్, అబ్జర్వర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ సూర్య: మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ,జనరల్ అబ్జర్వర్ నర్సింహా రెడ్డి ల సమక్షంలో శుక్రవారం నిర్వహించారు. కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియ ను నిర్వహించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు.మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న జనగామ, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. జనగామ మున్సిపాలిటీ కి సంబందించి 80 పి ఓ లు,80 ఏపీవోలు,240 ఓపిఓ లు స్టేషన్ ఘనపూర్ కి సంబందించి 44 పి వోలు,44 ఏపీ వోలో, 132 ఓ పి ఓ లను ర్యాండమైజేషన్ ద్వారా నియమించారు.ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, నోడల్ అధికారి హోసింగ్ పీడీ మాత్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మైక్రో అబ్జర్వర్లు అత్యంత కీలక పాత్ర పోషించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ సూర్య: ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా, పారదర్శకంగా జరగడంలో మైక్రో అబ్సర్వర్లు అత్యంత కీలక పాత్ర పోషించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం కలెక్టరెట్ లోని కాన్ఫెరెన్స్ హాల్ లో మైక్రో అబ్సర్వర్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జనరల్ అబ్సర్వర్ నర్సింహా రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ లు హాజరై వారికి పలు సూచనలను తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్₹ మాట్లాడుతూ పోలింగ్ బూత్లో జరిగే మొత్తం ప్రక్రియను మైక్రో అబ్సర్వర్ నిశితంగా పరిశీలించాలాన్నారు.పోలింగ్ స్టేషన్లో జరిగే ప్రతి ప్రక్రియను మైక్రో ఆబ్జర్వర్లు క్షుణ్ణంగా గమనించి, ఎటువంటి జోక్యం చేయకుండా వాస్తవ పరిస్థితులను నిష్పక్షపాతంగా నివేదించాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు.పోలింగ్ స్టేషన్ వెలుపల, లోపల చేపట్టే ఏర్పాట్లు, శాంతిభద్రతల పరిరక్షణ, పోలింగ్ స్టేషన్ పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలో ప్రచార నిషేధం, ఓటరు స్లిప్పుల పంపిణీకి సంబంధించిన నిబంధనలు, పోలింగ్ ఏజెంట్ల కూర్చునే క్రమం వంటి అంశాలపై మైక్రో ఆబ్జర్వర్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.బ్యాలెట్ బాక్స్ సిద్ధం చేయడం నుంచి పోలింగ్ ముగింపు వరకు ప్రిసైడింగ్ ఆఫీసర్ ఎన్నికల నియమావళి ప్రకారం విధులు నిర్వర్తిస్తున్నాడో లేదో గమనించాల్సిన బాధ్యత మైక్రో ఆబ్జర్వర్లదేనని తెలిపారు. ఓటర్ల గుర్తింపు, చాలెంజ్డ్ ఓట్లు, టెండర్డ్ ఓట్లు, అంధులు, వికలాంగ ఓటర్లకు కల్పించే సౌకర్యాలు చట్టబద్ధంగా అమలవుతున్నాయా అనే అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. పోలింగ్ ముగింపు సమయంలో బ్యాలెట్ బాక్సు సీలింగ్, బ్యాలెట్ పేపర్ అకౌంట్ తయారీ, రూల్స్ ప్రకారం ప్యాకెట్ల సీలింగ్, ప్రిసైడింగ్ ఆఫీసర్ డైరీ నిర్వహణ వంటి ప్రక్రియలు సక్రమంగా జరిగాయా లేదా అన్నదాన్ని మైక్రో ఆబ్జర్వర్లు నిర్ధారించాలని తెలిపారు. మైక్రో ఆబ్జర్వర్లు పోలింగ్ ప్రక్రియలో ఎటువంటి జోక్యం చేయకుండా, తాము గమనించిన లోపాలు లేదా ముఖ్య సంఘటనలను ఖచ్చితంగా నివేదిక రూపంలో సమర్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. అలా చేయడం ద్వారా మునిసిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, న్యాయసమ్మతంగా నిర్వహించడానికి తోడ్పాటు లభిస్తుందని



కలెక్టర్ పేర్కొన్నారు.జనరల్ అబ్సర్వర్ నర్సింహా రెడ్డి మాట్లాడుతూ పారదర్శకం గా ఎన్నికలు జరిగేల చూడాలని ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర చాలా కీలకమన్నారు.చెక్ లిస్ట్ ప్రకారం బ్యాలెట్ పేపర్ లు , మెటీరియల్ తదితరవి అన్ని ఉన్నాయా, లెవా అని చూసుకోవాలన్నారు.పోలింగ్ ప్రారంభం అవడానికి ముందే ఖాళీ గా ఉన్న బ్యాలెట్ బాక్స్ లను , ఓటరు లిస్ట్ ను ఏజెంట్ లకు చూపించాలన్నారు చాలెంజ్, టెండర్ ఓటు మీద జనరల్ అబ్సర్వర్ మైక్రో అబ్సర్వర్ లకు వివరించి జాగ్రత్త గా వ్యవహారించాలన్నారు. పోలింగ్ బూత్ వద్ద ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందో లేదో గమనించాలని,పోలింగ్ సరళిపై నివేదికలను సమర్పించాలన్నారు. మైక్రో ఆబ్జర్వర్లకు అవసరమైన శిక్షణ, అవగాహనను మాస్టర్ ట్రైనర్ మెరుగు రామరాజు అందించారు.

# ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా

# కట్టుదిట్టమైన భద్రత

### ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకాన్

### సీఎం పర్యటన సందర్భంగా ఏర్పాట్ల పరిశీలన

### పోలీసు అధికారులకు పలు సూచనలు

### సమన్వయంతో పనిచేయాలని ఆదేశం

భూపాలపల్లి రూరల్ (రేగొండ) ఫిబ్రవరి 06 మేజర్ న్యూస్ సూర్య: ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్ట నున్నట్లు ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకాన్ తెలిపారు. ఈనెల 8న రేగొండ మండలం కొడవటంచ లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై ములుగు ఎస్పీ పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూపాలపల్లి పర్యటనలో భాగంగా రేగొండ మండలం కొడవటంచ గ్రామంలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయ సందర్శన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకాన్ స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమానికి పూర్తి బందోబస్త్ ఇంచార్జ్గా నియమితులైన ఎస్పీ ముందస్తుగానే ఆలయాన్ని సందర్శించి ఆలయ ప్రాంగణం, హెలీప్యాడ్, ఎన్రూట్ మార్గాలు, ఆలయ యాక్సెస్ కంట్రోల్ పాయింట్లు, గెస్ట్ హౌస్, పార్కింగ్ ప్రాంతాలు, బైక్ పేట్రోలింగ్ తదితర కీలక ప్రాంతాలను సమీక్షించారు. భద్రతా చర్యల్లో



ఎలాంటి లోపాలు తలెత్తకుండా స్థానిక పోలీస్ అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన సూచనలు జారీ చేయడంతో పాటు, విధుల్లో అప్రమత్తతతో వ్యవహరించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన సురక్షితంగా, ప్రశాంతంగా, సజావుగా సాగాలనే లక్ష్యంతో ప్రజల భద్రతకే ప్రాధాన్యం ఇస్తూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకాన్ సూచించారు. ఆయన వెంట గణపురం సీఐ కరుణాకర్ రావు, ఎస్ఐ రాజేష్ లు ఉన్నారు.







# మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి ఉద్యోగి సమన్వయంతో పని చేయాలి

### ఎన్నికల జనరల్ అబ్జర్వర్ శ్యామ్ ప్రసాద్ లాల్

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 06మేజర్ న్యూస్):మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి ఉద్యోగి సమన్వయంతో పని చేయాలని మున్సిపల్ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల మైక్రో అబ్జర్వర్, పిఓలు, ఏపీవోలకు శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఐదు మున్సిపల్ పరిధిలో జరిగే ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్క ఉద్యోగి పక్కాగా ఎన్నికల సంఘం కమిషన్ సూచించిన నిబంధనలు రూల్ ప్రకారం నడుచుకోవాలని, ప్రతి ప్రశ్నకు ఎన్నికల బుక్ లో సమాధానాలు ఉంటాయని తెలిపారు. ఎలాంటి సందేహాలు వచ్చిన మాస్టర్ ట్రైనర్స్, పై అధికారులను వెంటనే సంప్రదించాలని సూచించారు, ప్రతి ఉద్యోగి సమన్వయంతో కలిసి పనిచేసి ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె అనిల్ కుమార్,మాస్టర్ ట్రైనర్స్ రాములు, ప్రవీణ్, దాశరధి శ్రీధర్, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరిక

### బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీలో చేరిక

### రాష్ట్ర మంత్రి సీతక్క




తాడ్వాయి ఫిబ్రవరి 6మేజర్ న్యూస్ సూర్య : ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అని మంత్రి సీతక్క అన్నారు.శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి సీతక్క సమక్షంలో బీఆర్ఎస్ పార్టీనీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ తాడ్వాయి మాజీ ఎంపీపీ గొంది వాణిశ్రీ కి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా గొంది వాణిశ్రీ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వచ్చాక అన్ని రకాల రాష్ట్రం అభివృధి చెందుతుంది.ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందుతున్నాయని ఎన్నడు లేని విధంగా మేడారం జాతర అభివృద్ధి పనులు గుడి పునర్నిర్మాణం ప్రపంచంలోనే నలుమూలల నుండి మేడారం జాతరకు వస్తున్న భక్తులకు అన్ని సౌకర్యాలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు.మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో మేడారానికి మహర్దశ వచ్చిందని చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. మంత్రి సీతక్క పైదృపచారం చేయడం సరైంది కాదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాడిచెర్ల లో గ్రామ సభ సమావేశం

### సర్పంచ్ బండి స్వామి అధ్యక్షతన పలు శాఖల పై సమీక్షా

మల్హర్, ఫిబ్రవరి 06 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం గ్రామ సర్పంచ్ బండి స్వామి అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధి ప్రణాళికల పై చర్చించారు. విద్యాశాఖ, వైద్య, వ్యవసాయం, విద్యుత్, త్రాగు నీరు, రోడ్లు, డ్రైనేజీలు, మరియు వివిధ శాఖల పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, ఇందారపు చంద్రయ్య, పైడాకుల దేవేంద్ర సమ్మయ్య, తిర్రి అశోక్, ఇందారపు సారయ్య, కామ బాపు, పమ్మిడి నిరంజన్ రావు, చల్లా మహేందర్, నారమల్ల రాజేశ్వరి, కొత్తగొల్ల వనమ్మ, పర్వీన బేగం, మేనం సంగీత రాకేష్, ఇందారపు శ్యామల తదితర వార్డు సభ్యులతో పాటు వివిధ శాఖల అధికారులు, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






## తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి

### ఫుడ్ ఇన్స్పెక్టర్ వరుణ్ రెడ్డి

### ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో ఆకస్మిక ఆహార తనిఖీలు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 06 మేజర్ న్యూస్: తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని ఫుడ్ ఇన్స్పెక్టర్ వరుణ్ రెడ్డి అన్నారు. పట్టణంలో శుక్రవారం ఫుడ్ ఇన్స్పెక్టర్ వరుణ్ రెడ్డి పర్యటించి జడ్పిపిఎస్, ఎంపీపీఎస్, కెజిబివి ప్రభుత్వ పాఠశాలలు అలాగే బీసీ వెల్ఫేర్ బాలికల హాస్టల్లలో ఆకస్మికంగా ఆహార తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలలు, హాస్టళ్లలో ఆహారం తయారు చేసే సిబ్బందికి ఆహార భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించారు. ఆహార తయారీ సమయంలో తప్పనిసరిగా హెడ్క్యాప్స్, గ్లోవ్స్ ధరించాలని, పరిశుభ్రతను కట్టుదిట్టంగా పాటించాలని సూచించారు. అలాగే ఆహారాన్ని నిర్వహించే సిబ్బంది నిరంతరం ఆరోగ్య పరీక్షలు చేయించుకుని, వాటికి సంబంధించిన ఆరోగ్య రికార్డులను నిర్వహించాలని తెలిపారు. పిల్లల ఆరోగ్యం అత్యంత కీలకమని, వారికి నాణ్యమైన సురక్షితమైన ఆహారం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. ఆహార భద్రత నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, తనిఖీల్లో ఏవైనా లోపాలు గుర్తిస్తే తగిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ ఇన్స్పెక్టర్ వరుణ్ రెడ్డి స్పష్టం చేశారు.





### పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స

## శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### సర్పంచ్ హరిబాబు



జఫర్ ఘడ్, ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ సూర్య: పశుసంవర్ధక శాఖ, జిల్లా పశుగణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహించే పశువులకు ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరాన్ని రైతులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తమ్మడపల్లి ఐ గ్రామ సర్పంచ్ గడప హరిబాబు అన్నారు.శుక్రవారం ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉప్పుగల్ పశువైద్య ధికారి డా . కాకుమాను శ్రీనాథ్ ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాటాడుతూ లింగనిర్ధారణ వీర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించినచో ఆడ దూడలు మాత్రమే పుట్టుతాయని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, అదేవిధంగా తిమ్మంపేట ఏ. డి. డా. డి. సారంగపాణి గారు హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ దూడ పుట్టగానే జున్ను పాలు త్రాగించాలని దీనితో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది అని తెలిపినారు. శిబిరంనకు వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది 68పశువులు రాగా 18 ఎదుకు రాని 28 దూడలకు నట్టల నివారణ మందులు 4గెదేలకు కృత్రిమ గర్భధారణ 16గర్భకోశ వ్యాధులకు చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొత్త వీర స్వామి, గోపాలమిత్ర సూపర్వైజర్ వెంపటి.రాజేశ్వర్ రావు, గోపాలమిత్రులు గుజ్జరి రాజు చిలువేరి నగేష్,సాంబరాజు. దివ్య కత్తుల లచ్చయ్య , గ్రామ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ




జఫర్ ఘడ్ ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో టైమ్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందికి, నిరుపేద కుటుంబాలకు శుక్రవారం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మామిడాల పూర్ణచందర్ స్థానిక సర్పంచ్ దొంతమల్ల సంతోష్ చేతుల మీదుగా దుప్పట్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎంపెల్లి, సమ్మయ్య, వార్డు మెంబర్లు వడ్లకొండ స్వప్న, గొలుసుల కుమార్, లొంక రమ,ఎమ్.డి. జలీల్ పాషా,లయన్స్ క్లబ్ సెక్రటరీ యుగేందర్, సభ్యులు సంతోష్ కుమార్, నరసింహారెడ్డి, శ్రావణ్ కుమార్, రమేష్, మరియు లొంక మహేందర్, రంగరాజు సుమన్కా,రోబార్ మొగులగాని అశోక్, అలుగోజు శేఖర్, చీపురు రాజయ్య, కందిక సురేష్, కందిక సుశీల, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల స్థాయి సీఎం కప్ ఎంపిక



వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 6 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో 18 గ్రామ పంచాయతీల నందు సీఎం కప్ ఎన్నిక కాబడిన విద్యార్థులు మరియు విద్యార్థిని నాకు మండల స్థాయి వాలీబాల్, ఖోఖో, కబడ్డీ. చెస్. క్యారమ్స్ , అథ్లెటిక్స్ గేమ్స్. సీఎం కప్ –2026 ఎంపిక చేయుటకు శనివారం నాడు కాపీడ్ గ్రౌండ్ నందు నిర్వహించబడను. కావున గ్రామ పంచాయతీలలో ఎన్నిక కాబడిన వారు ఉదయం. 10.30 గంటలకు హాజరు అవ్వవలసిందిగా పత్రిక ప్రకటనలు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి. జుమ్మిలాల్ ఎం ఈ ఓ జి.వి వి. సత్యనారాయణ ఎల్ డి సి ఇరప్పా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్య తోపాటు
# క్రీడల్లో పట్టు పెంచుకోవాలి

**విద్యార్థులలో ఉన్న ప్రతిభను ప్రోత్సహించేందుకు సీఎం కప్ పోటీలు**

**ప్రజాపాలనలో క్రీడారంగానికి పెద్ద పీట నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర**

చిట్యాల, ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్: పాఠశాల స్థాయి నుంచి విద్య తో పాటు క్రీడల్లో పట్టు పెంచుకోవాలని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం లో క్రీడా రంగానికి పెద్ద పీట వేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో భూపాలపల్లి నియోజకవర్గ సీఎం కప్ కబడ్డీ, ఖోఖో, వాలీ బాల్, అథ్లెటిక్స్ విభాగాల క్రీడా పోటీలను ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు, భూపాలపల్లి ఆర్డీవో పోరిక హరికృష్ణ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా 8 మండలాల నుంచి వచ్చిన విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని, టాస్ వేసి కబడ్డీ ఆట ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు మాట్లాడుతూ క్రీడారంగానికి ప్రజాపాలన ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లోని నైపుణ్యం కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్ పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. విద్యార్థులు, క్రీడాకారులు ఈ పోటీల్లో తమ ప్రతిభలను కనపరిచి రాణిస్తే రాష్ట్ర, జాతీయ, స్థాయిలో మంచి గుర్తింపుతో పాటు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి ముందుకు వెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ చిర్ర రఘు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, ఎంపీడీవో జయశ్రీ, తహశీల్దార్ ఇమాం బాబా షేక్, ఎంఈఓ కోడెపాక రఘుపతి, స్థానిక సర్పంచ్ బుర్రతౌటం లక్ష్మి, ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, జిల్లా మండల నాయకులు మొకిరాల మధు వంశీ కృష్ణ, నక్క భాస్కర్, దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకోమురు, గంగాధరి రవీందర్, బుర్ర శ్రీనివాస్, ,బుర్ర లక్ష్మణ్ గౌడ్, బుర్ర మల్లేష్, శనిగరపు మొగిలి, ఆరేపల్లి నరసింహా రాములు, వ్యాయామ ఉపాధ్యాయులు సూదం సాంబ మూర్తి, తరిగొప్పుల సురేష్, తుమ్మనవేని రాజయ్య, సరిత, లింగయ్య, బండి ప్రసాద్, తెడ్డు స్వరూప రాణి, శారద, ఉమా, అశోక్, గాజర్ల శ్రీనివాస్, వెన్నెల, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.








# భూపాలపల్లి లో జర్నలిస్టుల ఐక్యగళం

**పైలెట్ కాలనీలో హోరెత్తిన ప్రచారం**

**27వ వార్డు అభ్యర్థి అనూష సతీష్ కుమార్‌విజయానికి పిలుపు**

**ప్రజాక్షేత్రంలో జర్నలిస్టు దంపతులకు అండగా నిలిచిన మీడియా లోకం**

**యూనియన్లకు అతీతంగా జర్నలిస్ట్ నాయకుల ఏకగ్రీవ మద్దతు**

భూపాలపల్లి టౌన్, ఫిబ్రవరి 06 మేజర్ న్యూస్ సూర్య:భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన సీనియర్ జర్నలిస్ట్ ఎర్రం అనూష, సతీష్ కుమార్ విజయానికి జర్నలిస్టు లోకం ఏకమైంది. శుక్రవారం 27వ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆమెకు మద్దతుగా తోటి జర్నలిస్టులు పైలెట్ కాలనీలో విస్తృత ప్రచారం నిర్వహించారు. పార్టీలు, యూనియన్లకు అతీతంగా తరలివచ్చిన జర్నలిస్టులు.. తమ తోటి జర్నలిస్ట్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ప్రచారంలో పాల్గొన్న కాకతీయ ప్రెస్ క్లబ్ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ...





ప్రజల సమస్యలను నిత్యం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే జర్నలిస్టులు నేడు నేరుగా ప్రజా సేవలోకి రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ‘అనూష సతీష్ కుమార్ గెలిపిస్తే, జర్నలిస్టులందరం కలిసి ఎమ్మెల్యే గారితో మాట్లాడి ప్రత్యేక నిధులు తీసుకువస్తాం. పైలెట్ కాలనీతో పాటు 27వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతాం‘ అని ఓటర్లకు భరోసా ఇచ్చారు.ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న విద్యావంతురాలైన అనూష సతీష్ కుమార్ను గెలిపించడం ద్వారా వార్డు రూపురేఖలు మార్చుకోవచ్చని వారు నినదించారు. సుత్తె కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఖ్యాతం సతీష్ కుమార్, సామంతుల శ్యామ్, జల్ది రమేష్, ఎడ్ల సంతోష్, అంబాల సంపత్, తడుక సుధాకర్, గుజ్జ సారేశ్వరరావు, రవీందర్, ములకల లక్ష్మారెడ్డి, చెరుకు సుధాకర్, సమ్మయ్య, కడపాక రమేష్,కొంకుల సాంబయ్య, వెంకన్న,ప్రవీణ్, రజినీకాంత్, రాంబాబు, జగన్, పవన్, చంద్రమౌళి, సృజన్, సుమారు 50 మంది సీనియర్ జర్నలిస్టులుపాల్గొన్నారు.



# ముక్తివనం సందర్శించిన శైలజా రామయ్యర్

**స్వాగతం పలికిన అంగన్వాడి చిన్నారులు**

మహాదేవపూర్ ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని ముక్తి వనం ను రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ శుక్రవారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా అన్నారం గ్రామంలోని అంగన్వాడి సెంటర్లలో చిన్నారులు ముక్తివనం సందర్శనకు వచ్చారు ఆదేశమయంలో అక్కడికి వచ్చిన శైలజా రామయ్యర్ కు చిన్నారులు పుష్పాలతో స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అన్నారంలోని 1,2,3, అంగన్వాడీ సెంటర్లలో చిన్నారులను టీచర్లు కాళేశ్వరం లోని ముక్తి వనం సందర్శనకు తీసుకవచ్చారు. అదే సమయంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్య తో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ రావడం వారికి అంగన్వాడి చిన్నారులు స్వాగతం పలకడం పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేస్తూ చిన్నారులకు శుభాశీస్సులు అందించారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ స్పందన అంగన్వాడీ టీచర్లు స్వరూప, శ్రీలత, సుశీల, చిన్నారులు పాల్గోన్నారు.

# ట్రేడ్ వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించండి

**నగర మేయర్ గుండు సుధారాణి**

**్దశానిటేషన్ అధికారులతో ట్రేడ్ వసూళ్ల పై సమీక్ష**

**66 డివిజన్ ల వ్యాప్తం గా ఫాగింగ్, స్ప్రేయింగ్ జరగాలని ఆదేశం**



వరంగల్ టౌన్, ఫిబ్రవరి 6 ,మేజర్ న్యూస్ సూర్య: ట్రేడ్ వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించి వసూళ్లు చేపట్టాల్సిన అవసరం ఉందని నగర మేయర్ గుండు సుధారాణి శానిటేషన్ అధికారులను ఆదేశించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో ట్రేడ్ వసూళ్ల తీరు, పురోగతి పై శానిటేషన్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ సానిటరీ ఇన్స్పెక్టర్ లు ట్రేడ్ వసూళ్లను పెంచాలని, ఆయా డివిజన్ లలో ట్రేడ్ వసూళ్ల కు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక తయారు చేసుకొని అందుకు అనుగుణం గా ఒక మాసం లోనే వసూళ్లు చేసేలా చూడాలని అన్నారు. ,సానిటరీ ఇన్స్పెక్టర్ లు వారి పరిధి లోని జవాన్ లతో మానిటరింగ్ చేసుకుంటూ రాబోవు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని డ్రైన్ లను క్లీన్ లను చేసుకొనే విధం గా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకొని పక్కా గా జరిగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమాలు కొనసాగిస్తూ యధావిధిగా నిరంతరం జరిగే శానిటేషన్ ప్రక్రియ కొనసాగేలా చూడాలని తెలిపారు. గ్యాంగ్ వర్క్ లు నిర్వహించే క్రమం లో ఎన్ని గృహాలు ఉన్నాయో వాటికి అనుగుణం గా చేపట్టాలని పేర్కొన్నారు. అర్బన్ మలేరియా విభాగానికి సంబంధించి ప్రతి డివిజన్ లలో వారి కార్యకలాపాలకు సంబంధించి ప్రతి 15 రోజులకు ఒకసారి ఖచ్చితం గా డివిజన్ లలో ఫాగింగ్, స్ప్రేయింగ్ తో పాటు ఇంటింటి సర్వే చేపట్టాలని, ఇందుకోసం వినియోగించే పరికరాలు, పనిముట్ల పని విధానం సరిగా ఉందో లేదో నిర్ధారించుకుంటు అన్ని రకాల ఫాగింగ్ జరపాలని తెలిపారు. ఇందుకోసం నిర్దిష్ట ప్రణాళిక తయారు చేసుకొని అమలు చేయాలని మేయర్ అధికారులకు సూచించారు. కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ , సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్ ,గోల్కొండ శ్రీనివాస్ ,నరేందర్ సూపరిండెంట్ దేవేందర్ తో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్ లు హెల్త్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# వంద కోట్లతో మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తాం

**ప్రభుత్వం మనదే, అధికారం మనదే**

**అభివృద్ధి చేసే బాధ్యత కూడా మనదే**

**కడియం శ్రీహరిని నమ్మి ఓటేసిన ప్రజల విశ్వాసాన్ని ఆయన అభివృద్ధి పనులతో నిలబెట్టుకున్నారు**

**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి**

**వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య**



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 06,మేజర్ న్యూస్ (సూర్య): స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని 100 కోట్లతో అభివృద్ధి చేస్తామని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శుక్రవారంస్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 14,15వ వార్డుల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎంపీ డా.కడియం కావ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇంటి ఇంటికీ వెళ్లి స్థానిక ప్రజలు, వ్యాపారులు, మహిళలు, వృద్ధులు, చిన్నారులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వం మనదే, అధికారం మనదే, అభివృద్ధి చేసే బాధ్యత కూడా మనదేనని అన్నారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధి చేసే సత్తా కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉందని, అధికారం మన చేతుల్లో ఉన్నప్పుడు మాత్రమే అభివృద్ధి



సాధ్యమవుతుందని ఎంపీ పేర్కొన్నారు. ప్రతిపక్షం అభివృద్ధి చేయకపోగా నిధులను దుర్వినియోగం చేస్తుందని విమర్శించారు.ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేసి ఘనపూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. రెండేళ్ల క్రితం ప్రజల ఆశీర్వాదాలతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం, రైతు భరోసా, రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధిదీపాలు, విద్యుత్ వంటి మౌలిక వసతుల సమస్యలపై కాంగ్రెస్ అభ్యర్థులకు పూర్తి అవగాహన ఉందని తెలిపారు. వారిని గెలిపిస్తే మున్సిపాలిటీని మరింత అభివృద్ధి పథంలో నడిపించగలమన్నారు. గతంలో కడియం శ్రీహరిని నమ్మి ఓటేసిన ప్రజల విశ్వాసాన్ని ఆయన అభివృద్ధి పనులతో నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు. గత పాలకులు మాటలకే పరిమితమైతే, ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేసిన పనులు ప్రజల ముందే కనిపిస్తున్నాయన్నారు. ఇప్పటికే స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో రూ.50 కోట్లతో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు. కేవలం ఏడాది కాలంలోనే రూ.50 కోట్లతో పనులు చేపట్టడం కాంగ్రెస్ పాలనకు నిదర్శనమని చెప్పారు. మరో రూ.50 కోట్లతో మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేయాలంటే ఈ ఎన్నికల్లో 18కి 18 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు.ఈ ఎన్నికల్లో కార్యకర్తలు వీరసైనికుల్లా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 'చేతి గుర్తు'కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని డా.కడియం కావ్య ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో 14వ వార్డు అభ్యర్థి పెసరు క్రిష్ణవేణి, 15 వార్డు అభ్యర్థి బొల్లు లక్ష్మీ జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ మారుజోడు రాంబాబు,మార్కెట్ ఛైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,చిల్పూర్ గుట్ట ఆలయ ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు, మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,కొలిపాక సతీష్, వార్డు అబ్జర్వర్లు, ఇంచార్జ్ లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

**కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**ఈ నెల 9 నుంచి ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించాలి**



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ సూర్య: సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026-28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌరసంబంధాల అధికారికి సమర్పించాలని సూచించారు యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్http://ipr.telangana.gov.in ద్వారా ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలలో ఆన్ లైన్ దరఖాస్తులను ఈ నెల 9వ తేదీ నుంచి సమర్పించాలని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

## సీఎం పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్**

**సభస్థలి ఏర్పాట్ల పరిశీలన**

గణపురం రూరల్, ఫిబ్రవరి 06 మేజర్ న్యూస్ సూర్య:సీఎం పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ లు అన్నారు. శుక్రవారంసీఎం సభ హెలిపాడ్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ లు పరిశీలించారు. చెల్పూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం నిర్వహించనున్న ముఖ్యమంత్రి సభకు సంబంధించి ఏర్పాటు చేస్తున్న హెలిపాడ్ పనులను హెలిపాడ్ పరిసర ప్రాంతాల భద్రత, వాహనాల పార్కింగ్ సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటు, అగ్నిమాపక చర్యలు తదితర అంశాలపై సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు.సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు సమన్వయంతో చేపట్టాలని,



భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని ఎస్పీ సంకీర్త్ అధికారులను ఆదేశించారు.అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి సీఎం సభకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.





# ఫిబ్రవరి 12న జాతీయ సమ్మెను జయప్రదం చేయాలి

**నాలుగు లేబర్ కోడ్స్ జిబి జీ రామ్ జి చట్టం, జాతీయ విత్తన చట్టం రద్దు చేయాలి**

**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్**

**ఆల్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ( ఏఐసీసీటు యు )జిల్లా కార్యదర్శి కన్నూరి డానియెల్**



టేకుమట్ల ఫిబ్రవరి 06 మేజర్ న్యూస్ సూర్య : ఫిబ్రవరి12వ తేదీన జరిగే జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్,ఆల్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ( ఏఐసీసీటు యు )జిల్లా కార్యదర్శి కన్నూరి డానియెల్ కోరారు. ఈ సందర్భంగా వారు టేకుమట్ల మండల కేంద్రంలో కరపత్రాలు ఆవిష్కరించిన చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12వ తేదీన జరిగే జాతీయ సమ్మెలో ప్రతి కార్మికుడు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేస్తూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కొనసాగించాలని, 8 గంటల పని విధానం అమలు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ జిబిజి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని, జాతీయ విత్తన చట్టం, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం కార్మికుల, ప్రజా వ్యతిరేక విధానాలు ఉపశమహరించు కోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ మండల కార్యదర్శి అంబాల ఆశ్వదామ మచ్చ రాజయ్య, మారపెల్లి కొమురయ్య, రామ్ కుమారస్వామి, రాం వర్ధన్, తిప్పనవేని యుగేందర్,సముద్రాల సరోత్తమ్, ఎలుకటి జంపయ్య, ఎలుకటి కుమార్, జీడీ ఈశ్వర్, మల్లా రెడ్డి, కనుమల్ల సారయ్య,ఇచ్చాంతుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

## సర్పంచ్ హసీనాబాను



మహాదేవపూర్ ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని మహాదేవపూర్ సర్పంచ్ హసీనాబాను లబ్ధిదారులకు సూచించారు. శుక్రవారం గ్రామపంచా యతీ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో ఆమె సమావేశం నిర్వహిం చారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలను వేగవంతం చేసుకుని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. 400 నుండి 600 ఫీట్లకు మధ్య ప్రతి ఒక్కరు ఇల్లు నిర్మాణం చేపట్టాలని తెలిపారు. హౌసింగ్ ఏఈ సందీప్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు ఇచ్చినటువంటి ఎకౌంటు ను ఈ కే వైసీ చేసుకోవాలని ఆధార్ కు లింకు ఉన్న అకౌంట్ కు మాత్రమే అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీజ తో పాటు వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# వార్డు ప్రజలకు సేవకునిగా పని చేస్తా ఆశీర్వదించండి



## 8 వ వార్డు అభ్యర్థి పొన్న రాజేష్

స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 06,మేజర్ న్యూస్ (సూర్య):స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా చాగల్లులోని 8 వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నా పొన్న రాజేష్ శుక్రవారం వార్డులో ప్రచారం చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తనను గెలిపిస్తే వార్డు ప్రజలకు సేవకునిగా పని చేస్తానన్నారు. వార్డులో నెలకొన్నసమస్యల పరిష్కారానికి కృషి చేస్తాననితెలిపారు.వార్డును అభివృద్ధి పథంలోముందంజలో ఉంచుతానని తెలిపారు. ప్రజలు ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని రాజేష్ కోరారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ

## 25 కేజీల బియ్యం వితరణ



మల్హార్,ఫిబ్రవరి 06 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొయ్యూరు గ్రామానికి చెందిన గుంటి సడవలి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్యపడద్దు అండగా కాంగ్రెస్ పార్టీ ఉందని భరోసా కల్పించి 25కేజీ ల బియ్యం అందించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ కొండ రాజమ్మ సమ్మయ్య, వార్డు సభ్యులు వేల్పుల సారమ్మ, యూత్ అధ్యక్షులు లకావత్ రాజేందర్, వేల్పుల వెంకటేష్,లచ్చయ్య, బా పురెడ్డి, రవీందర్,స్వామి, వెంకటి,ఎల్లయ్య,కుమార్,కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాదా కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆర్యవైశ్య మహాసభ నాయకులు



వరంగల్ (ఫిబ్రవరి 6 ) మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ నగరంలోని శివనగర్ కు చెందిన యాద పద్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను వరంగల్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులు ఆర్యవైశ్య యువజన విభాగ నాయకులు యాద రవి కుమార్ యాద శ్రీనివాస్ విజయ్ కుమార్ లకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి శ్రీనివాస్ గుప్తా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరామ్ శ్రీనివాస్ శ్రీరామ్ రవీందర్ సేవాదళ్ నాయకులు ఆంజనేయులు వేణుగోపాల్ మహంకాళి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

## స్వతంత్ర అభ్యర్థి జీడి రామచంద్రం



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి06,మేజర్ న్యూస్ (సూర్య):స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 13 వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న జీడి రామచంద్రం ఎన్నికల ప్రచారంలో దూసుకు పోతున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం అయన వార్డులో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.వార్డును అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచుతానని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవకునిగా పని చేస్తానన్నారు. వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నిండు మనసుతో ఆశీర్వదించాలి

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే వార్డుకు 2కోట్లతో అభివృద్ధి పనులు**

**రాజయ్య ఉప ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యేగా ఒరగబెట్టింది ఏమిలేదు**

**ప్రజలు నమ్మి ఇతర పార్టీలకు ఓటు వేస్తే మురికి కాలువలో వేసినట్లే**

**మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 06,మేజర్ న్యూస్ (సూర్య): రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు.శుక్రవారంస్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1, 12, 13, వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ సహకారం ఉంటేనే మన ఘనపూర్ మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకోగలమని కావున చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ప్రజలు ఈ నెల 11జరిగే మున్సిపల్ ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే వారు మీకు అందుబాటులో ఉండి మీకు సేవ చేసే విధంగా చూసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ అభివృద్ధికి 50కోట్ల నిధులు మంజూరు తెచ్చానని, అందులో 25కోట్ల పనులు ప్రారంభించుకున్నామని 25కోట్ల పనులు టెండర్లు పూర్తి అయ్యాయని ఎన్నికల తర్వాత ఆ పనులు కూడా ప్రారంభం అవుతాయాని తెలిపారు. వీటితో పాటు 100పడకల అస్పత్రి నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజనల్ ఆఫీస్, డిగ్రీ కళాశాల, మున్సిపల్ కార్యాలయం, అత్యాధునిక వసతులతో లైబ్రరీ నిర్మాణం, టౌన్ హాల్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం వంటి అనేక పనులు చేసుకుంటున్నామని వివరించారు. అభివృద్ధి చేసే పార్టీని కాదని ఇతర పార్టీలకు ఓటు వేస్తే మురికి కాలువలో వేసినట్లేనని అన్నారు. ఏ అభివృద్ధి పనులు జరగాలన్న కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా, ఎమ్మెల్యే ద్వారా, ఎంపీ ద్వారా మాత్రమే జరగాలని అన్నారు. ఘనపూర్ లో చాలా సమస్యలు ఉన్నాయని వాటన్నింటిని పరిష్కరించుకోవాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 15ఏళ్ళు ఎమ్మెల్యే గా ఉన్న రాజాయ్య ఎం అభివృద్ధి చేశాడో మనందరికీ తెలుసని అన్నారు. తెల్లారి లేస్తే నన్ను తిట్టడమే అయన పని అన రాజయ్య ఉప ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యేగా ఉండి ఘనపూర్ ఒరేగబెట్టింది ఏమి లేదని అన్నారు. సొంత చిన్నాన్న కొడుకు దగ్గరనే దళిత బందు ఇప్పిస్తానని రెండు లక్షలు తీసుకొని మోసం చేసిన ఘనుడని ఆరోపించారు. ఇప్పటికే ఒక్కో వార్డులో అభివృద్ధి పనులకు కోటి రూపాయలు కేటాయించినట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే వార్డుకు 2కోట్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కడియం శ్రీహరి మాట ఇస్తే ఖచ్చితంగా చేసి తిరుతాడని అన్నారు. తాను ఎం తాగి మాట్లాడటం లేదని, కొంత మంది తాగి సోయి లేకుండా మాట్లాడతారని ఏద్దేవా చేశారు. ఎస్సి కాలనిలోని డ్రైనేజి నీరు వాగు వరకు వెళ్లే విధంగా 4కోట్లతో కాలువ నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలు ముగిసిన వెంటనే మరో 50కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువస్తానని వెల్లడించారు. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లలో ఒక్క ఎస్సి కాలనీలోనే 100ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎస్సి కాలనీ స్మశాన వాటికకు 3ఎకరాల భూమి 3నెలలో కొనిస్తానని అందుకు మీరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఘనపూర్ ను మున్సిపాలిటీ చేసింది తానేనని, మున్సిపాలిటీ అభివృద్ధికి 50కోట్లు తెచ్చింది, మరో 50కోట్లు తెచ్చేది కూడా తానేనని అన్నారు. ఘనపూర్ మున్సిపాలిటీలో అభివృద్ధి జరగాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. 15ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన స్టేషన్ ఘనపూర్ అభివృద్ధి చెందాలంటే చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు 12వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జ్యోతి కుమార్ పోటీ నుండి తప్పుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటికొండ వినయ్ కుమార్ కు సంపూర్ణ మద్దత్తు ప్రకటించారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాటికొండ దేవయ్య, తాటికొండ నవీన్, తాటికొండ కుమార్, మాతంగి దేవయ్య లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో 1 వ వార్డు అభ్యర్థి సింగపురం దయాకర్, 12 వ వార్డు అభ్యర్థి గట్టు సంగీత రమేష్,13 వ వార్డు అభ్యర్థి తాటికొండ వినయ్ కుమార్, ఆయా వార్డుల అభ్యర్థులు, వార్డు ఇంచార్జ్ లు, కో ఆర్డినేటర్లు, మున్సిపాలిటీ ముఖ్య నాయకులు చింత ఎల్లయ్య, జీడీ రమేష్, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రెండు రోజుల్లో పోల్ చిట్టీలు పంపిణీ చేయాలి



## స్టేషన్ ఘనపూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న

స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి06,మేజర్ న్యూస్ (సూర్య):స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటి కార్యాలయ ఆవరణంలో మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్డిఓ డిఎస్ వెంకన్న ముఖ్య అతిథిగా హాజరై నోడల్ ఆఫీసర్లకు మున్సిపల్ ఎలక్షన్ లో భాగంగా విధివిధానాలు గురించి చెప్పడం జరిగింది. వారికి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా బిఎల్వోలు రెండు రోజుల్లో పోల్ చిట్టీలు పంపిణీ చేయాలని ఆదేశించారు.ఎన్నికలు సజావుగా జరిగేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మాస్టర్ ట్రైనర్ రాజేందర్,మున్సిపాలిటీ ఐసిడీస్ సీనియర్ అసిస్టెంట్ శ్రీప్రియ, సిబ్బందిఏదునూరి సత్యనారాయణ, చుక్క లింగయ్య, నితిన్, మంజుల,సుమలత శ్రీనివాస్, సందీప్ , వేణు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారుల తనిఖీలు



మహాదేవపూర్. ఫిబ్రవరి 6మేజర్ న్యూస్ సూర్య: నకిలీ క్రిమిసంహార మందులు అమ్ముతున్నారని స్థానికుల పిర్యాదు మేరకు శుక్రవారం మహాదేవపూర్ మండల పరిధిలో గల త్రిలోక్ష పేస్టిసిడ్స్ షాప్ ను మండల వ్యవసాయ అధికారిని శ్రీజ తనిఖీలు చేపట్టారు. స్టాక్ రెజిస్టర్స్, ప్రిన్సిపాల్ సర్టిఫికెట్స్ బిల్ బుక్ లను ఆమె పరిశీలించారు.ఈ తనిఖీల్లో నమోదు కాని కొన్ని పురుగు మందులు క్రయావిక్రయాలు చేస్తున్నందున 4,34,000 విలువ గల క్రిమిసంహారక మందులు తాత్కాలికంగా క్రయవిక్రయలను నిలిపివేస్తున్నట్లు ఆమె తెలిపారు.విచారణ జరిపిన తరువాతనే క్రయ విక్రయాలను జరుపాలని సూచించారు.ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు ధర్మేందర్,రచన, శరత్ పాల్గొన్నారు.

# పరకాల పట్టణ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుందాం

## పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం

## అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా 1,2,10,11,13 వార్డులలో టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి తో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని పరకాల పట్టణ అభివృద్ధికి తోడ్పడుదాం అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి పట్టణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని, టిఆర్ఎస్ బిజెపి నాయకుల మోసపూరిత మాటలను నమ్మవద్దని తెలిపారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే, పట్టణానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని ఒక ప్రత్యేకమైన డిపిఆర్ వ్యవస్థతో సిసి రోడ్, డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీరు, మరిన్ని



వసతులతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి సంక్షేమం పేరుతో దోచుకున్నారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 రూ గ్యాస్ సిలిండర్, రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు తదితర సంక్షేమ పథకాల అందిస్తున్నామని తెలిపారు.

# ములుగు అభివృద్ధి కోసం బీజేపీకి అవకాశం ఇవ్వాలి

## డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతో ములుగుకు నూతన భవిష్యత్

ములుగు, ఫిబ్రవరి 06, మేజర్ న్యూస్ సూర్య : ములుగు మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇస్తేనే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. ములుగు జిల్లా కేంద్రంలోని రాయల్ ప్లాజాలో గురువారం నిర్వహించిన బీజేపీ ములుగు మున్సిపాలిటీ ఎన్నికల సమావేశానికి జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరికొండ బలరాం అధ్యక్షత వహించగా, మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జ్ డా. రాజేశ్వర్ రావు, మాజీ ఎంపీ సీతారాం నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతారాం నాయక్ మాట్లాడుతూ రాబోయే ములుగు మున్సిపాలిటీ ఎన్నికలు ములుగు భవిష్యత్తును నిర్ణయించే కీలక ఎన్నికలని పేర్కొన్నారు. బీజేపీ పాలనలోనే మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమవుతుందని, కేంద్రం-రాష్ట్రం సమన్వయంతో పనిచేసే డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతో ములుగును అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లగలమని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేస్తూ, గత 60 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని పట్టించుకోలేదని, బీఆర్ఎస్ పాలన కూడా కుటుంబ పాలన, అవినీతిపై ఆధారపడిందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, అందుకే ప్రజల్లో కాంగ్రెస్పై విశ్వాసం కోల్పోయిందని అన్నారు. ములుగు జిల్లాకు ప్రధాని నరేంద్ర మోదీ గిరిజన యూనివర్సిటీ, సమ్మక్క-సారక్క పేరుతో విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేయడం గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొంటూ, కేంద్ర ప్రభుత్వ నిధులతో ములుగు మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. రోడ్లు,



తాగునీరు, పారిశుధ్యం, మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలులో స్పష్టమైన మార్పు కనిపిస్తుందని హామీ ఇస్తూ, ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇస్తే ములుగులో అభివృద్ధి జోరు చూపిస్తామని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ కో-ఇన్చార్జ్ సతీష్, శరత్నామ్ భూక్యా, రాజు నాయక్, నాగరపు రమేష్, రవింద్రాచారి, జినుకల కృష్ణాకర్, జానీ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ములుగు ప్రజలను ఉద్దేశించి ములుగు అభివృద్ధి కోసం బీజేపీకి ఓటు వేయండి - మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

# విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు

## సర్పంచ్ సరిత



మహాదేవపూర్ ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలలో ఏర్పడిన విద్యుత్ సమస్యను గ్రామ సర్పంచ్ సరిత విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు వెంటనే అక్కడ రెండు కరెంట్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విద్యుత్ సమస్య పరిష్కారానికి సహకరించిన మహదేవపూర్ విద్యుత్ శాఖ ఏఈ శ్రీకాంత్కు మరియు లైన్ ఇన్స్పెక్టర్ సదానందం, ఏఎల్ఎం రాజు, వెంకటికి సర్పంచ్ సరిత తో పాటు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# తాడిచెర్ల లో క్షుద్ర పూజల కలకలం

## భయాందోళనకు గురవుతున్న ప్రజలు

## శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం దూసుకుపోతుంటే

## మారుమూల గ్రామాల్లో ఇంకా మూఢనమ్మకాలే



మల్హర్, ఫిబ్రవరి 06 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో ఊర చెరువు సమీపంలోని ఖమ్మంపల్లి - తాడిచెర్ల ప్రదాన రోడ్డు పై శుక్రవారం క్షుద్ర పూజలు చేసిన ఆనవాళ్లు కలకలం రేపాయి. సంఘటన స్తలంలో కోడిపిల్ల , కోడి గుడ్డు, పసుపు, ఎరుపు ముద్దలు, నిమ్మకాయలు తదితర ఆనవాళ్లు ఉండడంతో అటుగా వచ్చిన స్థానిక ప్రజలు ఒకింత జుగుప్సాకరానికి గురై భయాందోళన చెందుతున్నారు. వారంలో బుధ, గురు, ఆదివారాల్లో ఇలాంటి సంఘటనలు మండలంలో అక్కడక్కడ పలు మార్లు చోటు చేసుకుంటున్నాయి. ఏదైనా ప్రధాన కూడళ్ల వద్ద లేక ఏదైనా పాడుబడ్డ భవనాలు, శిథిలావస్థలో భయానకంగా ఉన్న చెట్లు తదితర ప్రదేశాల వద్ద అర్ధరాత్రి కొంమంది ఇలాంటి వాటికి పూనుకోవడంతో జనం ఏరోజు ఏమి కనిపిస్తుందోనని చర్చించుకుంటున్నారు. రోజురోజుకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం దూసుకుపోతుంటే మారుమూల గ్రామాల్లోని కొంతమంది ఇంక మూఢనమ్మకాల అజ్ఞానం నుండి బయటకు రాలేక పోతున్నారు. ఇంతేగాకుండా వారి పిల్లలను సైతం మూఢనమ్మకాల భారీన పడేట్లు ప్రేరేపించడం కొసమెరుపు. కొందరు ప్రజలు తమకు కొన్ని సార్లు ఆయా జబ్బులకు గురైన సందర్భంలో చేతబడులే కావచ్చునేమోనని మూఢనమ్మకాల భారీన పడి విలువైన సమయాన్ని వృథా చేసి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు సైతం కోకొల్లలుగా ఉన్నాయి. ఇప్పటికైనా ప్రజల్లో చైతన్యం కలిగించే విధంగా సంబంధిత అధికారులు అవగాహన కల్పించాలని పలువురు కోరుతున్నారు.

# సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ పై అవగాహన అవసరం

### నగర మేయర్ గుండు సుధారాణి

### ఆస్కీ వాలంటరీ బృందం చే సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ పై అవగాహన కార్యక్రమాలు

### సర్వీస్ డెలివరీ మోడ్ లో పనిచేయాలన్న మేయర్



వరంగల్ టౌన్, ఫిబ్రవరి, 6 మేజర్ న్యూస్ సూర్య: సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ పై ప్రజలకు అవగాహన అవసరం అని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. శుక్రవారం సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ పై అవగాహన కలిగించడానికి బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కీ)ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ బల్దియా ఆధ్వర్యం లో ఆస్కీ వారి సహకారం తో సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ ప్రక్రియ పై ప్రజలకు అవగాహన కలిగించడానికి ఆస్కీ నుండి 6 గురు సభ్యుల వాలంటరీ బృందాన్ని నియమించడం జరిగిందని, వీరు నగర పరిధి లోని అపార్ట్మెంట్ అసోసియేషన్స్, పాఠశాలలు, హాస్పిటల్ లలో అవగాహన కలిగిస్తూ డీ స్లడ్జింగ్ నిర్వహించడానికి సహకారం అందిస్తారని అన్నారు. ఈ బృంద సభ్యులు సర్వీస్ డెలివరీ మోడ్ లో పనిచేయాలని, ఇందుకోసం చట్టం సూచించిన విధంగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒక్కసారి సెప్టిక్ ట్యాంక్ ను ఖచ్చితంగా క్లీనింగ్ చేయించుకోవాలని అన్నారు. దీనివల్ల ప్రజారోగ్య సంరక్షణతో పాటు పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టడం, నీటి వనరులు కలుషితం కాకుండా చూడడం వల్ల ప్రజారోగ్యం మెరుగుపడు తుందని తెలిపారు. ఇందుకోసం సి పి హెచ్ ఓ- సేప్టేజ్ మేనేజ్మెంట్ చట్టం-2013, పర్యావరణ పరిరక్షణ చట్టం -1986 తో పాటు సంబంధిత మున్సిపల్ చట్టాలు, ప్రొహిబిషన్ అండ్ ఎంప్లాయ్మెంట్ స్కావెంజింగ్ రిహాబిలిటేషన్ యాక్ట్- 2013 నిబంధనల మేరకు సెప్టిక్ ట్యాంకుల క్లీనింగ్ జరగాలని పేర్కొన్నారు. మనుషులచే ప్రత్యక్షం గా మల వ్యర్థాల నిర్మూలన ను ప్రభుత్వం నిషేధించిందని తెలిపారు. బల్దియా అనుమతులు జారీ చేసిన మెకనైజేడ్ సెప్టిక్ ట్యాంక్ లను వినియోగిస్తూ లైసెన్స్ లు కలిగిన ఆపరేటర్ ల ద్వారా మాత్రమే మల వ్యర్థాల సేకరణ జరుగుతుందని, ఇందుకు సంబంధించి మునిసిపల్ కార్పొరేషన్ 14420 అనే టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేసి అట్టి నంబర్ కు ఫోన్ చేయడం ద్వారా వారే వచ్చి మల వ్యర్థాలను సేకరిస్తారని తెలిపారు. ఆస్కీ సహకారం తో బల్దియా చేపట్టిన సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ ప్రక్రియ కు ప్రజలందరి సహకారం అవసరం అని మేయర్ అన్నారు. కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ తో పాటు ఆస్కీ ప్రతినిధులు రాజ్ మోహన్, కిరణ్, వెంకటరమణ, చిన్నప రెడ్డి, సాయి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ అభ్యర్థుల గెలుపుతోనే మునిసిపల్ అభివృద్ధి

### 2.13,వ వార్డులో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి గడప గడప ప్రచారం

### 2 వార్డులో తూనం శ్రావన్ ను 13వ వార్డులో బసన బోయిన ఐలమ్మను గెలిపించాలంటూ ఓటర్లకు విజ్ఞప్తి



తొర్రూర్ ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ (సూర్య) : అధికార పార్టీ అభ్యర్థుల గెలుపుతోనే మున్సిపల్ అభివృద్ధి సాధ్యమని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ అనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 2,13వ వార్డులో కాంగ్రెస్ ప్రచార విస్తృతంగా నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి గడప గడప ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తూనం శ్రావణ్ ను , 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బసనబోయిన ఐలమ్మను అధిక మెజార్టీతో గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ప్రజల నుండి విశేష స్పందన కనిపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ అనుమల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తొర్రూరు మున్సిపల్ వార్డులలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులని గెలిపించాలని వారు కోరారు. గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా వార్డులో అనేక సమస్యలు నెలకొన్నాయని, పేర్కొన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి రాగానే, ప్రజలకు ఇచ్చిన హామీలను ఎన్ని అడ్డంకులు వచ్చినా నెరవేరుస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. దానిలో భాగంగానే ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు తెలంగాణ మహిళా మణులకు ఉచిత బస్సు సౌకర్యం, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, రైతు భరోసా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర, సన్నాలకు 500 బోనస్ , రేషన్ కార్డ్ పేదలకు సన్న బియ్యం పంపిణీ, ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళలకు వడ్డీ లేని రుణాలు, క్యాంటీన్లు అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అదేవిధంగా వార్డుల్లో పేరుకుపోయిన సమస్యలను వార్డు కౌన్సిలర్ల గెలుపు అనంతరం ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. కావున వార్డు ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను గుర్తించి కాంగ్రెస్ అభ్యర్థులని అధిక మెజార్టీతో గెలిపించి, మున్సిపల్ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బసన్న బోయిన రాజేష్ యాదవ్ , నల్లపు రాజు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పూరేడు గుట్ట జాతర ఆదాయం రూ. 5లక్షల 29 వేలు



చిట్యాల, ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్: మండలంలోని వెంచరామి కాల్వపల్లి శివారులో నిర్వహించిన పూరేడు గుట్ట సమ్మక్క సారలమ్మ జాతర హూండి లెక్కింపును శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో జాతర హుండి లెక్కింపు ను ఎండోమెంట్ ఈవో మహేష్, కార్యనిర్వాణాధికారి ప్రసాద్, పోలీస్ బందోబస్తు, జాతర కమిటీ చైర్మన్ నాయిని స్వామి, కమిటీ సభ్యులు పూజారులు, ఆధ్వర్యంలో లెక్కింపును చేపట్టారు. జనవరి 28 నుంచి 31 వరకు జరిగిన సమ్మక్క సారలమ్మ జాతరలో ఏర్పాటు చేసిన నాలుగు హుండిలను లెక్కించగా నాలుగు లక్షల 55 వేల730 రూపాయల ఆదాయం వచ్చినట్లు వారు చెప్పారు. జాతర సందర్భంగా టెండర్ల ద్వారా రూ. 74 వేలు వచ్చాయని మొత్తం ఆదాయము 5 లక్షల 29వేల 730 రూపాయలు వచ్చాయని వారు చెప్పారు. హుండీ లలో భక్తులు వేసిన 1.180 మిల్లీ గ్రాముల బంగారం, 73.400 మిల్లీ గ్రాముల వెండి వేశారని దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు కచ్చు రాజేశ్వరి, కళ్ళపల్లి చిన్న సదయ్య, సమ్మక్క సారలమ్మ, పూజారులు గెద్దెడ నవీన్, సార్ల ఓదెలు, పాలం నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ప్రచారంలో మండల కాంగ్రెస్ నాయకులు

- 13 వ వార్డు అభ్యర్థి కుడితి సాయిప్రియ నరసింహారెడ్డి గెలుపు ఖాయం
- ఏఎంసి వైస్ చైర్మన్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్





దంతాలపల్లి,ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ (సూర్య): మరిపెడ మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు ఖాయమని తొర్రూరు ఏఎంసి వైస్ చైర్మన్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు బట్టు నాయక్ అన్నారు.ప్రభుత్వ విప్, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశానుసారం శుక్రవారం మరిపెడ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 13వ వార్డు అభ్యర్థి కుడితి సాయిప్రియ నరసింహారెడ్డి గెలుపు కోసం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ప్రజలు పట్టం కడతారని,మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు ఖాయం అన్నారు. కార్యక్రమంలో రామానుజపురం గ్రామ సర్పంచ్ అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి, ఆగాపేట సర్పంచ్ కొత్త యాకయ్య,రేపోని సర్పంచ్ బేతమల్ల జయరాజ్, నాయకులు సంపేట రాము గౌడ్, గురుపాల్ రెడ్డి,కొమ్మినేని సతీష్, లింగారెడ్డి,కసిరెడ్డి నవీన్ రెడ్డి,నెమ్మది యాకయ్య, శ్రీనివాస్ రెడ్డి, పడధం లింగమూర్తి,దుండి వెంకటేశ్వర్లు,మల్లం శ్రీను,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంపేట సురేష్ గౌడ్,వెంకట్రాములు, సాయి రెడ్డి,బుచ్చయ్య, యాకయ్య,జిల్లా నాయకులు, మండల నాయకులు, యువజన నాయకులు, బిఎల్ఏలు,వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలికల భరోసా కోసం సాధికారత క్లబ్

- బాలికల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం
- చైల్డ్ వెల్ఫేర్ జిల్లా చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి
- ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవ్ రెడ్డి





దంతాలపల్లి,ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ (సూర్య): బాలికల భరోసా కోసం సాధికారత (కౌమారరక్షణ క్లబ్)ఏర్పాటు చేసి వారి హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు మహబూబాబాద్ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి, ప్రధానోపాధ్యాయుడు వేణు మాధవ్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు సాధికారత క్లబ్ నిర్వహణ పై అవగాహన కార్యక్రమాన్ని




చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలకు కౌమార దశలో ఆరోగ్యం, హైజన్,లింగ వివక్ష, పోక్సో యాక్ట్,మానవ అక్రమ రవాణా, ఆర్థిక,న్యాయ,సైబర్ భద్రత,డ్రగ్స్,మానసిక ఆరోగ్యం,కెరీర్ పై అవగాహన కల్పించారు. బాలికల హక్కుల పరిరక్షణ కోసం ప్రధానోపా ధ్యాయుడు పర్యవేక్షణలో సాధికారత క్లబ్ ను ఏర్పాటు చేసి బాలికలకు శిక్షణ ఇస్తూ పాఠశాలలో ఫిర్యాదు, పరిష్కార వ్యవస్థను ఏర్పాటు చేసి పోలీస్ లింకేజీతో బాల్యవివాహాలు,సైబర్ సమస్యలను గుర్తించి నివేదిక ఇవ్వడం లాంటి అంశాలు క్లబ్ సభ్యులు చేస్తారని, బాలికలందరు ఇట్టి విషయాల పై అవగాహన ఏర్పరచుకొని బాలిక సాధికారిత కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయురాలు శ్రీదేవి,గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ ఇంచార్జ్ కవిత, కో కన్వీనర్ మంజుల, పాఠశాల స్టాఫ్ సెక్రెటరీ సురేందర్ గుప్త, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# గొర్రెల మందపై వీధి కుక్కల దాడి

- 14 గొర్రెలు మృతి





దంతాలపల్లి ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని బొడ్లాడ గ్రామంలో వీధి కుక్కల దాడిలో 14 గొర్రెలు మృతి చెందాయి.మేకల రామచంద్రకు చెందిన 12,మేకల బిక్షంకు చెందిన 2 గోర్లు మృతి చెందాయి.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం రాత్రి పాకలో ఉన్న గొర్ల మంద పై వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేయగా దాడిలో పద్నాలుగు గోర్లు మృతి చెందాయని నష్టం విలువ సుమారు రు.1.50 లక్షల వరకు ఉంటుందని వాపోయారు.బాధిత కుటుంబాలను గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం నాయకులు పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా బాదితులను ఆదుకోవాలని,గత ఏడాది ఫిబ్రవరి 25న వీధి కుక్కల దాడిలో వీరయ్యకు చెందిన 20 గోర్లు మృతి చెందాయని,గ్రామంలో కుక్కల బెడద నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ నాయిని పద్మ



నెల్లికుదురు ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్(సూర్య) గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తమ కర్తవ్యం అని సర్పంచ్ నాయిని పద్మసత్యపాల్ రెడ్డిఅన్నారు. శుక్రవారం మండలంలోని ఆలేరు గ్రామంలోఐదు ఆరు వార్డులలో సుమారు 10 లక్షల వ్యయంతోసీసీ రోడ్డు పనులకుసర్పంచ్ నాయిని పద్మ చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపనచేసే పనులు ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంఅభివృద్ధిపథంలోనడవడానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ హరీష్, వార్డు సభ్యులు వీరన్న,భాగ్యలక్ష్మి,సుగుణమ్మ, భవాని,అక్తర్,మల్లేష్,గుడి చైర్మన్లుకృష్ణ, సుధాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్,కార్యదర్శి మణిదీప్, సీనియర్ నాయకులు కాలేరుసుమన్,శ్రీపాల్, యుగ్గంధర్, సూరయ్య, గోపాల్, శ్రీను,ఎదుగాని రాజయ్య,శేఖర్,ప్రజా ప్రతినిధులు,గ్రామ ప్రజలు, యూత్ నాయకులు, గ్రామ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సోమేశ్వర్ కుటుంబానికి చింతయాదనరసింహా ఆర్థిక సహాయం



దేవరుప్పుల ఫిబ్రవరి 06 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీకి చెందిన హమాలీ కార్మికుడు దండెంపల్లి సోమేశ్వర్ ఇటీవల గుండె సమస్యతో హఠాత్ మరణం పొందగా దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంటెస్టెడ్ సర్పంచ్ చింత యాదనరసింహా సోమేశ్వర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట చింత సోమనరసయ్య చింత మైసయ్య కొండయ్య బాధిత కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలోనే ప్రజల బతుకులు బాగుపడతాయి

- పదేండ్లు టిఆర్ఎస్ చేసింది శూన్యం
- అధికార పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే పరకాల అభివృద్ధి సాధ్యం
- పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్





ఆత్మకూరు ఫిబ్రవరి 06, మేజర్ న్యూస్ (సూర్య): ఇందిరమ్మ రాజ్యంలో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటేనే పేదల బతుకులు బాగుపడతాయని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ పదేళ్ల టిఆర్ఎస్ కాలంలో పరకాలను అన్ని రంగాల్లో దోచుకున్నారే తప్ప ప్రజలకు అవసరమైన పనులు చేసింది శూన్యం అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి 2సంవత్సరాలలోనే పరకాల పట్టణ కేంద్రంలో 75 కోట్ల నిధులను తెచ్చి పరకాల పట్టణ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్,వాడవాడలా సీసీ రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేసిన ఘనత ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి దని అన్నారు. అందుకోసం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటే పరకాలను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మరింత అభివృద్ధి చేసి రూపురేఖలు మారుస్తారని అన్నారు. ప్రజలు టిఆర్ఎస్ నాయకులు చెప్పిన మాటలు నమ్మి మోసపోకుండా చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ యొక్క ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్వతగిరి రాజు,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అల్లం శ్రీరామ్,ఆత్మకూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్,దామెర అధ్యక్షులు నల్ల సుధాకర్, నడికూడా అధ్యక్షులు అప్పం కుమారస్వామి,పరకాల అధ్యక్షులు కృష్ణకాంత్, ఉపాధ్యక్షులు సిలువేరు రాఘవ, దామెర రతన్, ముఖ్య నాయకులు వెంకటేష్,రాజు పాల్గొన్నారు.

# ఇకనైనా మోసపోకండి...ఆలోచించి ఓటేయండి...

- కాంగ్రెస్ కి వార్డు అభ్యర్థులు లేరా
- మరిపెడలో 100 పడకల ఆసుపత్రి
- ఏనుగుల రాకేష్ రెడ్డి



మరిపెడ,ఫిబ్రవరి 06,మేజర్ న్యూస్ (సూర్య): ఇకనైనా మోసపోకండి అని ఎన్నికల ఇన్చార్జి ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మరిపెడ మున్సిపాలిటీ పదకొండవ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి లావుడ్య సత్యవతి యుగేంధర్,9వ వార్డు అభ్యర్థి గోరి రవీందర్, 5వ వార్డు బోడ భాస్కర్,10వ వార్డు బేబీశ్రీ రవి, కారు గుర్తు ఓటు వేసి గెలిపించాలని మహబూబాబాద్ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన రావు తో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరిపెడ ను అన్ని విధాలుగా



అభివృద్ధి చేసింది బిఆర్ఎస్,పేద ప్రజలకి కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,అమ్మఒడి లాంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలను అందించింది కేసీఆర్ అని గుర్తు చేశారు. బీడు బారిన వ్యవసాయ భూములను పచ్చగా కళకళలా డించింది ఎవరో అని గుర్తుంచుకొని ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉప్పుల నాగేశ్వర్ రావు,మాజీ ఎంపీపీ వెంకన్న, లతీఫ్,గుండెపుడి సర్పంచ్ రవి,ఆనేపురం మాజీ సర్పంచ్ మంద వెంకన్న, రెడ్యా నాయక్,మాజీ కౌన్సిలర్ ఎడెల్లి పరశు రాములు, వెంకన్న, రవి, మంజ్య, వెంకన్న, తేజా,పేపర్ శ్రీను,గోల్కొండ వెంకన్న, దరువు వెంకట్, అధిక సంఖ్యలో పాల్గొన్నా గిరిజన నాయకులు, మహిళలు, యువకులు తదితరులు ఉన్నారు

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సూర్య దినపత్రిక

- కటాక్షపూర్ సర్పంచ్ షబానా – అబ్దుల్ గఫూర్



ఆత్మకూరు ఫిబ్రవరి 06, మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వానికి ప్రజలకు మధ్య బలమైన వారధిగా నిలుస్తూ ప్రజలకు విశ్వసనీయమైన జర్నలిజం తో సూర్య దినపత్రిక ముందుకు వెళుతుందని కటాక్షపూర్ సర్పంచ్ షబానా–అబ్దుల్ గఫూర్ అన్నారు, శుక్రవారం రోజున కటాక్ష పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించారు . ఈ సందర్భంగా సర్పంచ్ షబానా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర అత్యంత కీలకమని ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సూర్య దినపత్రిక విశేష కృషి చేస్తుందని నిష్పక్ష పాతమైన వార్తలతో ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుంటున్న సూర్య దినపత్రిక భవిష్యత్తులో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల సమన్వయ సభ్యులు అబ్దుల్ గఫూర్, పంచాయతీ కార్యదర్శి సృజన, ఉపసర్పంచ్ మనోజ్, వార్డు నెంబర్ లు శివరాత్రి మొగిలి, రాజు నాయక్ ,అనూష–శ్రీధర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనచైతన్య యూత్ నూతన కమిటీ అధ్యక్షుడిగా మునిగొండ శ్రీనివాస్



దేవరుప్పుల ఫిబ్రవరి 06 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని పెద్దమడూరు గ్రామంలో జనచైతన్య యూత్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మునిగొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఆకునూరి మధు, కార్యదర్శిగా గనిపాక కరుణాకర్ సహాయ ఉపాధ్యక్షులుగా నాగిళ్ల సంపత్, సహాయ కార్యదర్శిగా బెజగం సందీప్, కోశాధికారిగా గోకారపు రాజు, స్పోర్ట్ ఇన్చార్ చెరిపెల్లి సాంబరాజ్, గౌరవ సభ్యులుగా



అలువాల నాగరాజు, మునిగొండ రాజు, నాగిల్ల రవి, రాపాక శంకర్, గనిపాక యాదగిరి, జోగు ప్రవీణ్, గనిపాక రవి, పానుగంటి కృష్ణ ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాలియేటివ్ వైద్య సేవలు

- తీవ్రమైన అనారోగ్య రోగుల కోసం ప్రత్యేకమైన వైద్య సంరక్షణ
- ఎం ఎల్ హెచ్ పి మహేశ్వరి



దంతాలపల్లి,ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కవిత ఆదేశానుసారం ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ ఎంఎల్హెచ్పి మహేశ్వరి ఆధ్వర్యంలో సిబ్బందితో కలసి పాలియేటివ్ క్లినిక్ వైద్య సేవలు అందించారు. ప్రాణాంతక వ్యాధులతో బాధపడే రోగులకు,వారి జీవన నాణ్యతను మెరుగుపరిచే ప్రత్యేక వైద్య సంరక్షణలో భాగంగా మంచానికి పరిమితమైన అనారోగ్య రోగులనువారి ఇంటి వద్దకి వెళ్లి సంచార వెహికల్ ద్వారా వారికి కావలసిన పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలియేటివ్ వైద్యులు మహేశ్వరి, సుభద్ర, అనూష ఆశావర్కర్లు స్వరూప, సమత తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- రైతును రాజును చేయడమే ప్రభుత్వ ధ్యేయం**
**- సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్**



కొడకండ్ల,ఫిబ్రవరి 06 మేజర్ న్యూస్ (సూర్య) రైతుల సంక్షేమ మే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఏఈఓ నవ్య ఆధ్వర్యంలో రైతుల పంట నమోదు కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామం లోని రైతుల పూర్తి వివరాలు సర్వే నెంబర్లతో సేకరించి పంట నమోదు చేస్తామని అన్నారు. దీని ద్వారా పంట ఉత్పత్తి, మార్కెటింగ్, ఎరువులు, రైతు భరోసా ఇతర రైతు సంక్షేమ పథకాలు అర్హులైన రైతులకు సులభంగా అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. స్థానిక ఏంఎల్ ఏ సహకారంతో ఇక్కడి రైతులకు అన్ని విధాల సహకారం అందిస్తామని అన్నారు. కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్, వార్డ్ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా యూరియా సరఫరా జరగాలి

**- మండల రైతులకు సరిపడ యూరియా యాప్ ద్వారా అందిస్తాం**
**- వ్యవసాయ సహాయ సంచాలకులు విజయ చందర్**





నర్సింహులపేట,ఫిబ్రవరి06 సూర్య మేజర్ న్యూస్. పారదర్శకంగా యూరియా సరఫరా జరగాలి, మండల రైతులకు సరిపడ యూరియా యాప్ ద్వారా అందిస్తాం, వ్యవసాయ సహాయ సంచాలకులు విజయచందర్. యూరియా సరఫరా వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా రూపొందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ యాప్ ను విజయవంతంగా అమలు చేస్తున్నామని మరిపెడ వ్యవసాయ సహాయ సంచాలకులు విజయ చందర్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంతో పాటు పెద్దనాగారం,వంతడపల గ్రామాల్లోని ఫర్టిలైజర్ దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లు,బిల్ బుక్స్,ఈపాస్ స్టాక్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.రైతుల వివరాలను ధ్రువీకరించి యూరియాను పంపిణి చేశారు. రైతులు యూరియా నమోదు వివరాలతో మాత్రమే యూరియాను పొందాలని, అవసరానికి మించి ఎరువుల వినియోగం నివారించాలని సూచించారు.సమతుల్య ఎరువుల వినియోగంతోనే పంట దిగుబడులు పెరుగుతాయని స్పష్టం చేశారు.మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయాన్ని తనిఖీ చేసి అధికారుల యొక్క క్రాఫ్ట్ బుకింగ్ యాప్ గురించి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్,విస్తరణ అధికారులు మౌనిక,కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ను గెలిపించాలి

**- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య**



మరిపెడ,ఫిబ్రవరి 06,మేజర్ న్యూస్(సూర్య):పట్టణ సమస్యలపై పూర్తిగా అవగాహన ఉండి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్న సిపిఎం ను ఆదరించి గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య అన్నారు.శుక్రవారం మరిపెడ మున్సిపల్ పరిధిలోని 12 వార్డులో సిపిఎం అభ్యర్థిగా పోటీలో నిలిచిన బాణాల రాజన్న కు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని ఆకాంక్షిస్తూ ఇంటింటా ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ 2017లో ఏర్పడిన మున్సిపాలిటీ ఏమి అభివృద్ధి సాధించిందని ప్రశ్నించారు..? కోట్ల రూపాయల నిధులు పట్టణ అభివృద్ధి కోసం వస్తుంటే నిధులను మొత్తం బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు కూడ కలుపుకొని నిధులను స్వాహాకు యత్నాలు చేస్తున్నాయన్నారాని ఆరోపించారు.వందల కోట్లు నిధులు వచ్చినట్లు పాలకులు చెబుతున్నారు కానీ డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడలేదని,జాతీయ రహదారిపై కనీసం సెంటర్ లైటింగ్ కూడా వెలగకుండా ఆరు నెలలుగా ఉంటున్న అటు అధికారులు ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని వీరయ్య మండిపడ్డారు.గత ఎన్నో సంవత్సరాలుగా పేదలు ప్రభుత్వ భూములు గుడిసెలు వేసుకొని చిన్నచిన్న గుడారాలు నిర్మించుకుంటే బుడగ జంగాల వారికి ప్రభుత్వం పట్టాలివ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. పట్టణంలో శాశ్వత పరిష్కారం కోసం పనిచేయకుండా తాత్కాలిక పనులు చేస్తున్నారని విమర్శించారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం 4,5,8,12 వార్డులలో ఎర్రజెండా పక్షాన పోరాడుతూ పోటీ చేసిన సిపిఎం అభ్యర్థుల సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, మండలం కమిటీ సభ్యులు కందాల రమేష్,సిపిఎం వార్డ్ కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులు అలవాల ఏకమ్మ,బాణాల రాజయ్య,బాణాల శైలజ, అలవాల మహేష్,తోపాటు నాయకులు ఎల్లయ్య, లక్ష్మారెడ్డి,తదితరులు ఉన్నారు.

## అవకాశం ఇవ్వండి సేవ చేస్తా

**- గతంలో ఎన్నో సమస్యలు పరిష్కరించ**
**- ఆదరించండి మరింత అభివృద్ధి చేస్తా**
**- 12వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గౌతమ్ రెడ్డి**



మరిపెడ,ఫిబ్రవరి 06,మేజర్ న్యూస్(సూర్య): అవకాశాలు ఇవ్వండి సేవ చేస్తానని అని మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గంట్ల గౌతంరెడ్డి అన్నారు. శుక్రవారం వార్డులోని ఓటును అభ్యర్థిస్తూ ఎయిర్ కండిషనరు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నో సమస్యలు పరిష్కరించాను అని గుడి నిర్మాణానికి, పాఠశాలలో సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేశానని,యువకులకు తోడునీడగా నడుస్తూ వారికి భరోసా కల్పించానన్నారు.ఎన్నో సహాయ సహకారాలు అందిస్తూ మీ సేవకుడిగా ఉంటూ మీ మధ్యలో తిరిగిన వాడిని ఆదరించండి మరింత అభివృద్ధి చేసి చూపిస్తా అని ఆయన ప్రజలకి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వంగవీటి భారత్,ప్రవీణ్ రెడ్డి,ఉమేష్, గుండగాని నరేష్,రమేష్,ఉప్పల మహేష్,రఘు,లింగన్న, యువ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# భవిష్యత్తు తరాల ప్రయోజనాల కోసం ఆక్రమించుకుంటున్న ప్రభుత్వ భూములను కాపాడాలి

**- బండి రమేష్**



నర్సింహులపేట,ఫిబ్రవరి06 సూర్య మేజర్ న్యూస్.మండల కేంద్రంలో భవిష్యత్తు తరాల ప్రయోజనాల కోసం ప్రభుత్వ భూములను కాపాడాలని మండల కేంద్రానికి చెందిన బండి రమేష్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ రమేష్ బాబుకు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో వెనుక వైపు ఉన్న స్థలాన్ని కొందరు ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించి వాడుకుంటున్నారని రెవిన్యూ అధికారులు స్పందించి కాపాడాలి కోరారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకుబ్,రైతులు పాతూరి మధు రెడ్డి,బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు సురేష్,కొండ్రెడ్డి క్రాంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవకురాలుగా పని చేస్తా... ఆశీర్వదించండి...

## ప్రచారంలో దూసుకుపోతున్న పదో కాంగ్రెస్ అభ్యర్థి... తండాలలో భారీ ర్యాలీతో ఇంటింటి ప్రచారం.. 10వవార్డు అభ్యర్థి భూక్య రూప్లి శ్రీనివాస్ నాయక్..





మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 06మేజర్ న్యూస్): ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే మీ సేవకుడుగా పని చేస్తానని 10వవార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భూక్య రూప్లి శ్రీనివాస్ నాయక్ అన్నారు. శుక్రవారం 10వవార్డు పరిధిలోని బోరింగ్ తండా,భంగుతండా, సీతారాం తండా,కుమ్మరి కుంటే తండా,వీరారం తండ లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ఓట్లు వేసి గెలిపించిన కోరారు. గెలిపిస్తే పదో వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు అంతేకాకుండా గ్రామంలో విద్యుత్తు, పారిశుధ్యం, మంచినీటి సౌకర్యం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు బీమాతో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తానని అన్నారు. కరోనా కష్టకాలంలో సైతం ప్రజలకు ప్రజల మధ్యలో ఉంటూ, ప్రజల కష్టసుఖాలు పాల్గొని ప్రజలకు కావలసిన నిత్యవసర వస్తువులను అందించే ఆదుకోవడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్, మాజీ కౌన్సిలర్ హరి నాయక్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ 1వ వార్డులో హోరెత్తుతున్న కాంగ్రెస్ ప్రచారం

## - ప్రజా మద్దతుతో దూసుకుపోతున్న మూడ్ లక్ష్మణ్ నాయక్





జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ ):- జనగామ మున్సిపాలిటీ ఒకటో వార్డులో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మూడ్ లక్ష్మణ్ నాయక్ తన ప్రచారంతో వార్డును హోరెత్తిస్తున్నారు. నేడు వార్డులోని ప్రతి గల్లీలో పర్యటిస్తూ, “హస్తం” గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఆయన నిర్వహించిన పాదయాత్రకు ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది. ప్రభుత్వ పథకాలే శ్రీరామరక్ష ఈ సందర్భంగా లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు మరియు సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని అన్నారు. ముఖ్యంగా: - మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,- రూ. 500లకే గ్యాస్ సిలిండర్,- ఉచిత విద్యుత్ పథకాలుప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని, వీటి పట్ల ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వార్డు అభివృద్ధికి సరికొత్త ప్రణాళిక ఒకటో వార్డులో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలైన డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, సిసి రోడ్ల నిర్మాణం మరియు స్వచ్ఛమైన తాగునీటి సరఫరాపై తనకు స్పష్టమైన విజన్ ఉందని లక్ష్మణ్ నాయక్ పేర్కొన్నారు. వార్డు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు మాట్లాడుతూ.. లక్ష్మణ్ నాయక్ వంటి విద్యావంతుడు, సేవా గుణం కలిగిన వ్యక్తి వార్డు కౌన్సిలర్‌గా గెలిస్తే వార్డు రూపురేఖలు మారుతాయని తెలిపారు. గడప గడపకు వెళ్లిన లక్ష్మణ్ నాయక్‌కు మహిళలు హారతులు పట్టి ఘనస్వాగతం పలికారు. భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు జనార్ధన్, వార్డ్ ఇంచార్జ్ బాలరాజు, డి నాగరాజు, పి, రాజేష్, కే కృష్ణ, మంద పరశురాములు, ఎమ్ ఉప్పలయ్య, ఎమ్ నాగరాజు, టీ అనిల్, ఎమ్ మహేష్, పి చందు, అశోక్, రమేష్, మహేశ్, వెంకటేష్, నరేందర్, సాంబరాజు, శ్రీకాంత్, రామరాజు, బల్బిర్ సింగ్ తదితరులు పాల్గోన్నారు.

# ఉత్తమ సహకార సంస్థగా ముల్కనూరు సంఘం పనితీరుపై శిక్షణ



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 06(మేజర్ న్యూస్ సూర్య): సహకార రంగంలో ఆదర్శంగా నిలుస్తున్న ముల్కనూరు కో--ఆపరేటివ్ రూరల్ క్రెడిట్ అండ్ మార్కెటింగ్ సొసైటీ పనితీరుపై శిక్షణార్థులకు అవగాహన కల్పించారు. హైదరాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో--ఆపరేటివ్ మేనేజ్‌మెంట్ (ఐసిఎం) ఆధ్వర్యంలో 36 వారాల హయ్యర్ డిప్లొమా ఇన్ కో--ఆపరేటివ్ మేనేజ్‌మెంట్ శిక్షణ పొందుతున్న తెలంగాణ రాష్ట్ర సహకార శాఖకు చెందిన 52 మంది నూతన అసిస్టెంట్ రిజిస్ట్రార్లు శుక్రవారం ముల్కనూరు సంఘాన్ని సందర్శించారు. ఉత్తమంగా పనిచేస్తున్న సహకార సంస్థల పనితీరును ప్రత్యక్షంగా తెలుసుకునే భాగంగా ఈ అధ్యయన పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం సిబ్బంది సంఘం అందిస్తున్న వివిధ సేవలు, నిర్వహణ విధానం, రైతు సంక్షేమ కార్యక్రమాలను శిక్షణార్థులకు వివరించారు. సంఘం అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అధికారులతో పరస్పర చర్చ జరిపి, సంఘం ఎదుర్కొంటున్న సవాళ్లు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమం వారి భవిష్యత్ సహకార శాఖ సేవలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం సంఘం అధ్యక్షులు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

## - బూర్గుల ఫౌండేషన్ చైర్మన్ బూర్గుల విజయ కమలాకర్ సేవలు మరువలేనివి

## - పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటాం: బూర్గుల ఫౌండేషన్ చైర్మన్ విజయ కమలాకర్



కొడకండ్ల ఫిబ్రవరి 06 మేజర్ న్యూస్ (సూర్య):బూర్గుల పౌండేషన్ స్థాపించి సామాజిక సేవా కార్యక్రమాలతో పేద నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ఆర్థిక భరోసా కల్పిస్తూ గ్రామస్తుల మన్ననలు పొందుతున్న బూర్గుల ఫౌండేషన్ చైర్మన్ బూర్గుల విజయ కమలాకర్. కొడకండ్ల మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దౌపాటి నరసయ్య దశదినకర్మలో పాల్గొని నరసయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి రూ. 25 వేలు ఆర్థిక సహాయం అందజేసిన బూర్గుల ఫౌండేషన్ చైర్మన్ బూర్గుల విజయ కమలాకర్. ఈ సందర్భంగా బూర్గుల ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ సర్పంచ్ పదవిలో ఉన్నప్పుడు దౌపాటి నరసయ్య గ్రామానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. గ్రామ అభివృద్ధితోపాటు దళిత బహుజనులకు ప్రతి పేదవారికి బూర్గుల ఫౌండేషన్ అండగా నిలుస్తుందని, పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడానికి దేనికైనా వెనకాడకుండా సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని, బాధిత కుటుంబ సభ్యులు దౌపాటి యాదగిరి (సీఏ) దౌపాటి ఉపేందర్ లకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన మచ్చ రోశయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామానికి చెందిన రామగిరి విజయ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. బూర్గుల ఫౌండేషన్ చైర్మన్ మా గ్రామ బిడ్డ కావడం మేమంతా అదృష్టవంతులమని, రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు చేయడం చాలా గొప్ప విషయమని బూర్గుల ఫౌండేషన్ చైర్మన్ బూర్గుల విజయ కమలాకర్ లకు మేమంతా రుణపడి ఉంటామని వారికి మా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని గ్రామస్తులు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెరమండ్ల ఊర్మిళ సోమన్న బాకీ శ్యాంప్రసాద్ మచ్చ మల్లేష్ మచ్చ శ్రీనివాస్ బూర్గుల వీరసోములు బూర్గుల ఆనంద్ బూర్గుల యాకన్న బూర్గుల రాజు పెరమండ్ల సతీష్ పారిపెల్లి ఉపేందర్ పసుపులేటి సాయి జావారపు రమేష్ జావారపు భాస్కర్ కొలిపాక మహేష్ మల్లేబోయిన ప్రశాంత్ బాకీ మధు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలకు కాంగ్రెస్ పూజలు హాస్యాస్పదం



నల్లబెల్లి ఫిబ్రవరి 6 సూర్య మేజర్ న్యూస్. మండలానికి గోదావరి జలాలు తరలివచ్చే మాన్సింగ్ తండా మెయిన్ కెనాల్ వద్ద సర్పంచ్ గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఏడు గ్రామాల తోపాటు వేలాది సాగు భూములను ముంపుకు గురి చేసేందుకు యత్నించి రంగయ్య చెరువు ప్రాజెక్టు నిర్మాణానికి ఒడిగట్టిన సంగతి మండల ప్రజలకు తెలిసిందే అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నల్లవెల్లి మండలంలోని ఏజెన్సీ గ్రామాల రైతుల విన్నపం మేరకు ముంపును నివారించి ప్రాజెక్టును నిర్మాణం చేసి నల్లబెల్లి ఖానాపూర్ నర్సంపేట చేన్నారావుపేట మండలాల ను సస్యశ్యామలం చేయడమే ధ్యేయంగా రిటైర్డ్ ఇంజనీర్లతో ప్రత్యేక సర్వేలు చేపట్టి గోదావరి జలాలను తరలించేందుకు ప్రణాళికలు రూపొందించి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లగా స్పందించిన మాజీ సీఎం కేసీఆర్ తక్షణమే రూ, 305 కోట్ల నిధులను విడుదల చేశారన్నారు. ఇట్టి నిధులతో రామప్ప వద్ద పంపు హౌస్ ఏర్పాటు చేసి రెండు పైపులైన్ల ద్వారా రంగయ్య చెరువు, పాకాల, మాదన్నపేట చెరువులకు గోదావరి జలాలతో నింపి బీడు భూములను సైతం సస్యశ్యామలం చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి దక్కుతుందన్నారు. అయినప్పటికీ ఎమ్మెల్యేగా గెల్పొందాక దొంతి మాధవరెడ్డి మరో మారు వేలాది ఎకరాలతో పాటు ఈ ప్రాంత ఏజెన్సీ గ్రామాల ముంపున కు గురి చేసేందుకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి నివేదికలు పంపిన విషయం నియోజకవర్గ ప్రజలకు తెలిసిందే అన్నారు. లోపాయ కారకంగా ఏజెన్సీ గ్రామాలతో పాటు భూములను ముంపుకు గురిచేందుకు కుట్రలు చేస్తూనే మరో ప్రక్క ప్రజలను నమ్మించేందుకు తమ నేత తీసుకువచ్చిన గోదావరి జలాలకు కపట ప్రేమ వలకబోస్తూ పూజలు చేయడం హాస్యస్పదం గా ఉందన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి చిత్తశుద్ధి ఉంటే నల్లవెల్లి మండల రైతాంగం తో పాటు నియోజకవర్గ రైతులకు గోదావరి జలాలు సమృద్ధిగా అందేందుకు నిలిచిపోయిన కుడి ఎడమ కాలువల పనులను పూర్తిచేస్తూనే ప్రధాన కాలువలకు తూములు ఏర్పాటు చేసి అన్ని చెరువులను నింపేలా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు ఇస్లావత్ రవీందర్ బానోతు వనిత లక్ష్మణ్ అరుణ శ్రీను విజయ నరసింహ ప్రేమ్ కుమార్ సపావట్ స్వరూప మంగణ నాయకులు గ్రామ పార్టీ మూడు మంజీలాల్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు బోడ సురేష్ బోమ్మిడి శివ రెడ్డి బానోతు బక్షనాయక్ మంగణ నాయక్ నరసింహ చారి సతీష్ ఉమేష్ ప్రశాంత్ రెడ్డి సాయిలు యాకన్న రమేష్ చిన్నయాకు విజయ్ వెంకన్న హుస్సేన్ వాల్యా సంగులాల్ రత్తి చంద్రు యూత్ సభ్యులు బానోతు నితిన్ పవన్ యాకు బన్నీ మున్నా నవీన్ దినేష్ సాయి రణధీర్ రాంబాబు నితిన్ సంతోష్ గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# బాల్యం పై బరువు



నల్లబెల్లి ఫిబ్రవరి 6సూర్య మేజర్ న్యూస్. బండెడు పుస్తకాల బరువు తో పిల్లలు అస్వస్థతకు గురి అవుతున్నారు మోయలేని బరువుతో మానసిక రుగ్మతకు లోనవుతున్నారు పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులు టిఫిన్ బాక్సులు మోయలేకపోతున్నారు దీనికి తోడు మానసిక ఉల్లాసం లేకపోవడం విద్యావ్యవస్థలో యోగ. కరాటే. క్రీడలకు ప్రత్యేక శిక్షణ సమయం కేటాయించకపోవడం కేవలం ప్రైవేటు విద్యాసంస్థలు ర్యాంకులే ప్రామాణికంగా మారి విద్యార్థినీ విద్యార్థులకు శాపంగా మారిందనీ మెడ నొప్పులు వెన్నుపూస నొప్పులతో విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తు కాలంలో అనర్థానికి దారి తీస్తుందని. పిల్లలు ఇంటికి వచ్చి అసహనానికి గురి అవుతున్నారు అని మానసిక క్షోభ అనుభవిస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు విద్యాధికులు గతంలో ప్రభుత్వాలకు సూచనలు ఎన్నో చేసినప్పటికీ మేధావులు చెపుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సిలబస్ లో మార్పు చేసి బరువు మోతను తగ్గించాలని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతు ఏదైనా ఒక పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

# విద్యార్థులకు సైన్స్ ప్రతిభా పురస్కారములు



హసన్పర్తి, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ (సూర్య). జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హసన్పర్తి మండలం ఎల్లాపూర్ లో గల ఎం జె పి బాలికలు తిమ్మాపూర్ శాఖ గురుకుల విద్యాలయం నందు పదవ తరగతి చదువుతున్న77 మంది విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మంచి ప్రతిభ చూపిన మొదటి పది మంది విద్యార్థులకు ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ వైస్ ప్రిన్సిపాల్ పద్మ, ఉపాధ్యాయ బృందం చేతుల మీదుగా శంకర్ నారాయణ డిక్షనరీలను బహుమతులుగా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భముగా వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. సైన్స్ టాలెంట్ టెస్టులు విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంచుతాయని, వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి ఉపయోగపడతాయనీ తెలిపారు. విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించి బహుమతులు అందించిన మధురమ్మ ట్రస్ట్ వారికి అభినందనలు తెలిపారు. అనంతరం మంచి ప్రతిభ కనబరిచిన ఏ.సిరి, కే.దివ్య, కే అనన్య, కె హర్షిని, వైస్ శ్రావణి, ఏ నిహారిక, పి హాసిని, వీ దీక్ష,జి.భవ్య, ఇ. వైష్ణవి లను ఉపాధ్యాయ బృందము అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆటోమొబైల్ రంగంలో మెకానిక్ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

## - ఇన్చార్జ్ మేనేజర్ సంతోష్

నెల్లికుదురు ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని నిరుద్యోగ యువత ఆటోమొబైల్ రంగంలో మెకానిక్ ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలనిజిల్లా ఇన్చార్జి మేనేజర్ సంతోష్ చరవాణిలో తెలిపారు.వారు తెలిపిన ప్రకటనలో భాగంగాద్విచక్ర వాహనాలమెకానిక్ శిక్షణకు 18 నుండి 35 సంవత్సరాల వరకు అర్హులని,ఈ శిక్షణకు 52 రోజుల కాలపరిమితిఉంటుందని,యువతీ యువకులు ఎవరైనా పదవతరగతి పాస్అయితే చాలని,శిక్షణ తీసుకునే సమయంలోవసతి,భోజనం,స్టడీ మెటీరియల్ పూర్తిగా ఉచితం అని అన్నారు. అవసరం ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.పూర్తి వివరాల కోసం7093411084 నెంబర్ ని సంప్రదించాలని తెలిపారు.

# ఈనెల 17న హైదరాబాద్ లో జరిగే నిరాహార దీక్షను విజయవంతం చేయాలి

## - కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పటేల్ రామన్న గౌడ్.



నర్సింహులపేట,ఫిబ్రవరి06 సూర్య మేజర్ న్యూస్.కల్లు గీతా కార్మిక సంఘం చేపట్టే నిరాహార దీక్షను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పటేల్ రామన్న గౌడ్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 17న హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద రాష్ట్ర కల్లు గీత కార్మిక సంఘం నిర్వహించే నిరాహార దీక్షకు గీత కార్మికులందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.గీత కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని వారి సంక్షేమానికి బడ్జెట్లో రూ.5000 వేల కోట్లు కేటాయించాలని,కల్లు గీతా కార్మికుల అందరికీ కాటమయ్య రక్షణ కవచాలు అందజేయాలన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలో భాగంగా ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలతో పాటు పలు డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల నాయకులు గాడిపెల్లి రవి,ధోనికన జంపయ్య, సురేష్,సోమన్న,వెంకన్న,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయికి అలవాటు పడితే కఠిన చర్యలు తప్పవు

## - కొడకండ్ల ఎస్సై చింత రాజు

కొడకండ్ల, ఫిబ్రవరి 06 మేజర్ న్యూస్ (సూర్య) : ప్రభుత్వ నిషేధిత గంజాయి తాగడానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోడం జరుగుతుంది అని కొడకండ్ల ఎస్సై చింత రాజు అన్నారు. గురువారం రోజున సుమారుగా మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఇన్స్పెక్టర్ ఉత్తర్వుల మేరకు కొడకండ్ల ఎస్ఐ చింతరాజు తో పాటు ఆయన సిబ్బంది అయినా కానిస్టేబుల్స్ రాకేష్ , జి. శ్రీకాంత్, కే వెంకటేష్ లు కోడకండ్ల గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కోడకండ్ల మోడల్ స్కూల్ పక్కన గల సివిల్ సప్లై గోదాం వద్ద ముగ్గులు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని పట్టుకొని తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి ఉన్నదని తెలుపగా వెంటనే వారిని అదుపులోకి తీసుకొని వారి యొక్క వివరాలు తెలుసుకోగా అట్టి వ్యక్తుల పేర్లు బుర్క నవీన్ తండ్రి రవి గ్రామం పాకాల, చేన్న సాయి గణేష్ తండ్రి సత్యం గ్రామం కొడకండ్ల దేశబోయిన సతీష్ తండ్రి రాజులు గ్రామం పాకాల అని తెలుపగా వారిని గంజాయి ఎందుకు మీ దగ్గర ఉందని అడగగా అందులో చేన్న సాయి గణేష్ అను వ్యక్తి టాటూ ఆర్టిస్టుగా పనిచేస్తూ తన తోటి స్నేహితుల ద్వారా గంజాయి తాగడం అలవాటు చేసుకున్నానని తెలుపుతూ వారం రోజుల క్రితం హైదరాబాద్ కి వెళ్లి దూల్ పేటలో ఒక గుర్తు తెలియని వ్యక్తి దగ్గర దగ్గర ఒక చిన్న ప్యాకెట్ గంజాయిని 2000 రూపాయలకు తీసుకుని తన స్నేహితులు అయిన బుర్క నవీన్ మరియు దేశబోయిన సతీష్ లతో తాగడానికి గురువారం రోజున కొడకండ్ల మోడల్ స్కూల్ పక్కనగల సివిల్ సప్లై గోదాం వద్ద కూర్చొని గంజాయి తాగడానికి వచ్చినమని తెలుపగా కొడకండ్ల పోలీసు వారు అట్టి నిందితులను అదుపులోకి తీసుకొని కొడకండ్ల ఎస్ఐ కేసు నమోదు చేసి అట్టి నిందితులను రిమాండ్ కి పంపినారు.

# బస్టాండ్ బోరుకు మోక్షం..

## - ఇచ్చిన మాట నిలబెట్టుకున్న 1 వార్డ్ మెంబర్ మహిపాల్





తరిగొప్పుల, ఫిబ్రవరి 06 మేజర్ న్యూస్ సూర్య : తరిగొప్పుల గ్రామ ఒకటో వార్డు ప్రజలకు ఇచ్చిన మాటను ఆ వార్డు అభ్యర్థి చెన్నూరి మహిపాల్ నిలబెట్టుకున్నారు. బస్టాండ్ సమీపంలో గత కొన్ని సంవత్సరాలుగా మట్టితో నిండిపోయి నిరుపయోగంగా మారిన బోరు ను ఆయన స్వయంగా ప్రత్యేక చొరవ తీసుకుని శుక్రవారం రోజున శుభ్రం చేయించారు. వివరాల్లోకి వెళ్తే గ్రామ కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఉన్న ఈ బోరు పై వందలాది ఇళ్లకు అది ఒక్కటే బోరు బావి కావడంతో మంచినీటికి చాలా సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు సంబంధిత కాలనీవాసులు తెలిపారు అయితే, సుదీర్ఘ కాలంగా నిర్వహణ లేక, మట్టి పేరుకుపోవడంతో నీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలబట్టి కోవాలనే సదుద్దేశంతో ఈ సమస్యను గుర్తించిన చెన్నూరి మహిపాల్, తాను అధికారంలోకి వచ్చినా రాకపోయినా ఈ బోరును బాగు చేయిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం, ఈరోజు ప్రత్యేకంగా బోర్ బండిని తెప్పించి బోరు క్లీనింగ్ చేయించారు. భూగర్భంలో పేరుకుపోయిన మట్టిని తొలగించి, నీరు మళ్ళీ సాఫీగా వచ్చేలా చర్యలు చేపట్టారు. దీంతో వందలాది కుటుంబాలకు తీరనున్న నీటి కష్టాలపై వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మాట తప్పని నాయకుడిగా మహిపాల్‌ను స్థానికుల అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అర్జుల జ్యోతి మధుసూదన్ రెడ్డి, వార్డ్ మెంబర్ గజ్వేల్లి రమ్య జంపన్న, గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు..అభివృద్ధికి మలుపు..

- 23వ వార్డులో ఐశ్వర్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి..
- జోరుగా ఎన్నికల ప్రచారం...
- డిసిసి అధ్యక్షురాలు డాక్టర్ భూక్యా ఉమా నాయక్..
- ఐశ్వర్య గెలుపుకు ట్రాన్స్ జెండర్ల మద్దతు..



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 06మేజర్ న్యూస్): కాంగ్రెస్ ,సిపిఎం పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు అభివృద్ధికి మలుపు అని డిసిసి అధ్యక్షురాలు డాక్టర్ భూక్య ఉమా మురళి నాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు వార్డుల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. అందులో భాగంగానే 23వవార్డు అభ్యర్థి బద్దెపూరి ఐశ్వర్య గొపినాథ్ గెలుపును ఆకాంక్షిస్తూ వార్డు పరిధిలోని వివిధ కాలనీలలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఉందని, మానుకోట అభివృద్ధి ప్రజా ప్రభుత్వం తోటే సాధ్యమవుతుందన్నారు. ఉన్నత విద్యావంతురాలైన బద్ధెపూరి ఐశ్వర్య ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే 23వవార్డు ను అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత నాదేనని హామీ ఇచ్చారు. 23వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతాం... కాంగ్రెస్ అభ్యర్థి బద్దెపూరి ఐశ్వర్య గొపినాథ్.. కాంగ్రెస్, సిపిఎం బలపరిచిన 23వ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని,23వ వార్డు ప్రజలు తనను గెలిపిస్తే జిల్లాలోని ఆదర్శ వార్డుగా తీర్చిదితానని బద్దెపురి ఐశ్వర్య గోపీనాథ్ అన్నారు. తనను గెలిపిస్తే వార్డులో అవసరం ఉన్న ప్రతి చోట సీసీ రోడ్లు నిర్మాణం,అన్ని ప్రాంతాలకు వీధిలైట్లు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు, స్వచ్ఛమైన త్రాగునీటి సరఫరం, ప్రతి ఇంటికి నల్ల కలెక్షన్, వార్డు మొత్తం సైడ్ డ్రైనేజీ నిర్మాణం చేస్తామని అన్నారు. అంతేకాకుండా నిరంతరం రోడ్లు, కాలువల శుభ్రం చేయించడం, వార్డును పరిశుభ్రంగా ఉంచడం, నిరంతరం వార్డు పర్యవేక్షణ, వార్డు అభివృద్ధి కమిటీ ఏర్పాటు, అభివృద్ధి పనుల నిర్వహణ, ప్రభుత్వ పథకాలు పేదలందరికీ అందించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఓటర్లు తమ అమూల్యమైన ఓటును హస్తం గుర్తు పై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఐశ్వర్య గెలుపుకు ట్రాన్స్ జెండర్ల మద్దతు..23వ వార్డు కాంగ్రెస్, సిపిఎం పార్టీ బలపరిచిన అభ్యర్థి బద్దెపూరి ఐశ్వర్య గోపీనాథ్ గెలుపుకు ఆ వార్డులో ఉన్న ట్రాన్స్ జెండర్స్ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బద్దెపూరి వెంకటేశ్వర్లు,కోల సత్యం ,ఎండి నాజర్,ఉపేందర్,లాకవత్ పద్మ, విజయలక్ష్మీ, పెరుమాళ్ల రాజకుమార్, మల్లేశం, జల్ల వెంకటేష్, లాలయ్య, కిషన్, గణేష్, రాపాక రాము, శ్రీహరి,మోతిలాలు, సురేష్,ట్రాన్స్ జెండర్ స్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఉచిత దుస్తుల పంపిణీ



కమలాపూర్ ఫిబ్రవరి 06 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు హుజురాబాద్ పట్టణానికి చెందిన వ్యాపారవేత్త గోలి శ్రీనివాస్ ఉచితంగా దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ శ్రీనివాస్ దాతృత్వాన్ని కొనియాడారు. పేద విద్యార్థుల కోసం వినూత్న కార్యక్రమాలతో ముందుకు సాగాలని కోరారు. మండలంలో ప్రభుత్వ బడులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నమ్మ, ఉపాధ్యాయులు వీరబ్రహ్మేంద్ర చారి, సుజాత లక్ష్మణ రెడ్డి, సంజీవరెడ్డి అబ్దుల్లా మరియు అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించడానికి క్రమశిక్షణతో చదవాలి

- దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉంది
- దేవరుప్పుల సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్



దేవరుప్పుల ఫిబ్రవరి 06 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ సహకారంతో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సాక్షి దినపత్రిక రూపొందించిన వార్షిక పరీక్షల కోసం గణితం, ఫిజికల్ సైన్స్ మెటీరియల్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణమూర్తి మాట్లాడుతూ నేను మీలాగే విద్యార్థి దశ నుండి రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజా సేవకోసం ప్రజలు సర్పంచ్ గా గెలిపించారని, నవసమాజ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, ఉన్నత లక్ష్యాలను సాధించడానికి విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో కష్టపడి ఉన్నత స్థాయిని చేరుకోవాలని, విద్యార్థులు 30 రోజులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు ముమ్మాడి శ్రీనివాస చారి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గెలుపొందిన పెంబర్తి కబడ్డీ టీం ను అభినందించిన సర్పంచ్

- ముఖ్యఅతిథిగా సర్పంచ్ చిన్నబోయిన రేఖ-రాజు



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 06 మేజర్ న్యూస్: జనగామ నియోజకవర్గ స్థాయి క్రీడాలు సీఎం కప్ - 2026 నిర్వహించిన క్రీడల్లో పెంబర్తి గ్రామ కబడ్డీ టీం మొదటి బహుమతి గెలుచుకోవడం జరిగింది. గెలుపొందిన పెంబర్తి గ్రామ కబడ్డీ టీం ని జనగామ మినీ స్టేడియంలో పెంబర్తి గ్రామ సర్పంచ్ చిన్నబోయిన రేఖ--రాజు కలిసి వారిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ యువత క్రీడల్లో పాల్గొని మన గ్రామానికి ఇలాంటి బహుమతులు మరిన్ని తీసుకురావాలని మన గ్రామం మిగతా గ్రామాలకు ఒక ఆదర్శంగా నిలవాలని కోరారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా యువత మానసికంగా శారీరకంగా ఉల్లాసంగా ఉంటారని అన్నారు.

# కారు గుర్తుకు ఓటు వేద్దాం.. బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిద్దాం

## - రాయిడి కీర్తి దుశ్వంత్ రెడ్డి ని గెలిపిద్దాం





నర్సంపేట ఫిబ్రవరి 6, సూర్య ( మేజర్ న్యూస్) నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికలలో బాగాంగా 9వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాయడి కీర్తి దుశాంత్ రెడ్డి మరియు పదవ వార్డు అభ్యర్థి నాగిశెట్టి పద్మా ప్రసాద్ కారు గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి .ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఓటమి భయంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను బెదిరిస్తూ రౌడీయిజం గుండాయిజంతో భయభ్రాంతులకు పాల్పడుతున్నారు ఎన్నికలు సవ్యంగా జరిగితే ప్రజలు కారు గుర్తుకు ఓటు వేస్తారని బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తారని అరాచకాలు అల్లర్లను సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు.9వ వార్డులో క్యాంపు కార్యాలయం నిర్మిస్తే దొంతి మాధవరెడ్డి కి ఈ వార్డులో ఉండడం ఇష్టంలేదు అంటున్నాడు.ఈ వార్డులో 7 కోట్లతో ఆడిటోరియం సెంట్రల్ ఏసి తో నిర్మిస్తే ఇప్పటివరకు దానిని ప్రారంభించలేదూ.6 గ్యారంటీలు 420 హామీలను ఇచ్చి అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర డైరెక్టర్ జడ్పీ మాజీ వైస్ చైర్మన్ నియోజకవర్గ కోఆర్డినేటర్ జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ చెన్నారావుపేట మండల్ పార్టీ అధ్యక్షులు వార్డు అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు ఎన్నికల ఇన్చార్జిలు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు క్లస్టర్ బాధ్యతలు మండల నాయకులు పట్టణ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం




హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 6 ,మేజర్ న్యూస్ సూర్య, దేశంలో విద్యను హక్కు నుంచి వ్యాపారంగా మార్చే ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హన్మకొండ అంబేద్కర్ కూడలి వద్ద శుక్రవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉట్కూరి ప్రణీత్ గౌడ్, భాష బోయిన సంతోష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిట్ భారత్ సంకల్ప్ అభియాన్ అధికారికంగా విద్య బిల్లు కాకపోయినా, దాని పేరుతో అమలు చేయబోయే విద్యా రంగ విధానాలు విద్య ప్రైవేటీకరణకు దారితీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.విద్యా నిధుల కోత, స్కాలర్‌షిప్‌ల తగ్గింపు, ప్రభుత్వ యూనివర్సిటీల నిర్లక్ష్యం, ప్రైవేటు, కార్పొరేట్ యూనివర్సిటీలకు ప్రోత్సాహం వంటి చర్యలు కలిసి ఒక "డీ ఫాక్టో విద్య బిల్లు" రూపం దాలుస్తున్నాయని వారు పేర్కొన్నారు. అందుకే దీనిని విద్యార్థి ఉద్యమంలో విద్యార్థి వ్యతిరేక బిల్ అని పిలుస్తున్నామని తెలిపారు.ప్రస్తుత కేంద్ర బడ్జెట్‌లో విద్యకు జీడీపీలో తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడం, స్కాలర్‌షిప్ పథకాల్లో కోతలు, హాస్టల్, రీసెర్చ్ ఫండ్స్ తగ్గింపుల కారణంగా ఈ బడ్జెట్‌ను విద్యావ్యతిరేఖగా సంతోష్ విమర్శించారు.ఈ విధానాల వల్ల పేద, గ్రామీణ, వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని హెచ్చరించారు.అలాగే యూజీసీ విధానాలను బలహీనపరచే ఏ ప్రయత్నమైనా రాజ్యాంగ విరుద్ధమని వారు స్పష్టం చేశారు.ఎస్సీ,ఎస్టీ,ఓబీసీ మైనారిటీ విద్యార్థులకు రిజర్వేషన్, ఫెలోషిప్‌లు, సమాన అవకాశాలు కొనసాగాల్సిందేనని, "మెరిట్" పేరుతో సామాజిక న్యాయాన్ని తుంగలో తొక్కే విధానాలను విద్యార్థులు అంగీకరించబోరని తెలిపారు. విద్య రంగ ప్రైవేటీకరణను నిలిపి వేయాలని, ప్రభుత్వ యూనివర్సిటీలకు తగిన నిధులు కేటాయించాలని, స్కాలర్‌షిప్‌లు, హాస్టల్, రీసెర్చ్ ఫండ్స్ పెంచాలని, లేకుంటే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల కుమార్, వేల్పుల చరణ్, జక్కుల భాను ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి బొజ్జా జ్యోతి, జిల్లా సమితి సభ్యులు సిపతి వినయ్,యూనివర్సిటీ అధ్యక్షులు కొమ్ము సాయి, జిల్లా నాయకులు కొండ చరణ్, రమేష్, పవన్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.




# విద్యుత్ షాకుతో వ్యక్తి మృతి

తరిగొప్పుల ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ సూర్య : విద్యుత్ శాఖ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన తరిగొప్పుల మండలంలోని బొంత గట్టు నాగారంలో చోటు చేసుకుంది మృతుడి తండ్రి ఇస్త్రారీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిన్న అనగా గురువారం రోజున సాయంత్రం ఆరు గంటలకు బర్రె తప్పిపోయిందని తన భావి నుండి బర్రెను వెతుకుటకై వెళ్ళినాడు మృతుడు రాత్రి 9 గంటలైనా ఇంటికి రాకపోయేసరికి మృతులు కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకీ దొరకలేదు మరుసటి రోజు అనగా శుక్రవారం రోజున వెతికే క్రమంలో ఉదయం ఏడు గంటలకు అదే గ్రామానికి చెందిన ఇరుమళ్ళ సత్తయ్యకు చెందిన మొక్కజొన్న చేనులో చనిపోయి ఉన్నాడు ఈ మొక్కజొన్న చేను కవులు దారు అయినా నునావత్ రవిని అడగగా రవి తన మొక్కజొన్న చేనుకు పందులు వచ్చి నాశనం చేస్తున్నాయని తాను మరియు పక్క చేను అతను కలిసి జాటోత్ రేడియా తో కలిసి మొక్కజొన్న చేనుకు అందులో నాశనం చేస్తున్నాయని జక్కుల నరసయ్యకు చెప్పామని వారు చిలుపూర్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన నివాసి చెక్కుల నరసయ్య అనే వారిని పిలిపించుకొని నునావత్ రవి మరియు జాటోత్ రేడియా జక్కుల నరసయ్య అనే ముగ్గురు వ్యక్తులు కలిసి పందులకు కరెంటు వైర్లు పెట్టడం వలన అట్టి కరెంట్ షాక్ పెట్టిన తీగలు బర్రె వెతకడానికి వెళ్లిన ఈరుమల్ల బాపురాజుకు తగలడం వల్ల ఎడమ తొడ వద్ద మరియు కుడి మోకాలు దగ్గర కరెంటు తీగలు తగిలి కరెంటు షాక్ రావడం వల్ల అక్కడికక్కడే చనిపోయాడు మృతుడికి ముగ్గురు పిల్లలు నిందితుల చర్యవల్ల మృతుడి మరణానికి కారణమైన నిందితుల పైన మృతుడి తమ్ముడు రవికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అట్టి వారి పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు.

# గౌడ మునిసిపల్ కౌన్సిలర్లను గెలిపించండి

## - మోకుదెబ్బ రమేష్ గౌడ్



నర్సంపేట ఫిబ్రవరి 6సూర్య (మేజర్ న్యూస్) : నర్సంపేట మునిసిపోలిటీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న గౌడ కౌన్సిలర్ అభ్యర్థులకు గౌడ కులస్తులు ఓటు వేసి గెలిపించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. నర్సంపేట పట్టణ గౌడ సంఘ భవనంలో సంఘం అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు గౌడ్ అధ్యక్షతన మోకుదెబ్బ కమిటీ అ ధ్వర్యంలో శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ రాజకీయాలకు అతీతంగా గౌడ కులస్తులు సమస్య ల పరిష్కారం కోసం మన కుల అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.కులం ఐక్యత కోసం అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారసులుగా రాజ్యాధికారం దిశగా మునిసిపాలిటీలో అధిక గౌడ సభ్యులను గెలిపించి గౌడ కులస్తుల సత్తా చాటాలని రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మోకుదెబ్బ రాష్ట్ర సలహాదారులు సొల్తీ సారయ్య గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్,గోడిశాల సదానందం గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్, కౌన్సిలర్లుగా పోటీ చేస్తున్న గిరాగాని సాంబయ్య గౌడ్, గంప రామకృష్ణ గౌడ్, జూలూరి మనీష్ గౌడ్, మోకుదెబ్బ నాయకులు కందుల శ్రీనివాస్ గౌడ్,గంప రాజేశ్వర్ గౌడ్, జనగాం మల్లికార్జున్ గౌడ్,బోడిగే నవీన్ గౌడ్, గౌడ సంఘం కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి గిరాగాని కిరణ్ గౌడ్, కొంకీస విగ్నేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తాం

## - ఇరువైపులా ఉన్న ముళ్లపోదల్ని తొలగించిన సర్పంచ్



నెల్లికుదురు ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్(సూర్య) గ్రామ అభివృద్ధికి కృషి చేయడానికి ఎప్పుడు ముందుంటానని సర్పంచ్ చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామ సర్పంచ్ యాకాంతం గౌడ్ గ్రామంలోని బ్రిడ్జి వద్ద నుండి గంగదేవి గుండ్ల వరకు గ్రామం నుండి మెయిన్ రోడ్డు వరకు ఇరువైపులా ఉన్న ముళ్ళచెట్ల పొదలను తొలగించి స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బొల్లు మురళి, ఎస్ కే అజీమ్, వేములకొండఉమేష్, పిడుగు యాకయ్య, యాదగిరి, బొమ్మన బోయిన వీరన్న, జల్ల ఉపేందర్, చింతకుంట్ల సైదులు, జల్ల సోమయ్య, రవి,అశోద ప్రవీణ్,గాదరి విష్ణు రైతులు పయ్యావుల వెంకటయ్య, శ్రీనివాస్, నరసయ్య వెంకటయ్య,అక్బర్, సింగారపు ఉపేంద్ర పాల్గొన్నారు.